Reg. No. M. 3152.

జమీన్ రైతు

"ZAMIN RYOT"
A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots
ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 5 | సంచిక 9 | నెల్లూరు 1-5-36 శుక్రవారము | సం॥ చందా 3-0-0.

లోకాభిరామాయణం

(చిత్రగుప్తుడు.)

పర్లాకిమిడి మహారాజుగారు తనకు సర్వస్వమే అంటూనూ "మహారాజశ్రీ బిరుదిచ్చినందుకు అభినందిస్తూ ఆది 7వ 21 తేది పాయంకాలం పర్లాకిమిడి పౌరులు ఇచ్చిందిన సభ్యావ పత్రానికి బదులిస్తూ పర్లాకిమిడి కాలేజీని ఫస్టుక్లాసు కాలేజీగా మారుస్తానన్నిన్ని. పర్లాకిమిడి బస్తీలో విటి వసతులు ఏర్పాటుకు ప్రయత్నిస్తానన్నిన్ని చెబిపారట. యిదగుకు పంతోషించకపోవడానికే. కాని ఇదిరలోఇంతా వీరు ఇలాటి ఆపదల పెంపుల్లలు మెల్కొడ్డు, అకస్మాత్తుగా తీరిగితెరువాత సమూలమైన యిర్వాపాడడం ప్రజల అనుభవంలో వున్నాయి. గత కాపుఎన్నికలు సమయంలో శ్రీరాజా వారు నిజంగా గ్రామం వదిని ఏటికి ఎంతేసు పెంటు కిట్టిస్తామని ఆశపెట్టారట. శ్రీకాకుళం టౌనహాలుకు ప్రహరీగోడ కిట్టిస్తామని పుకాటి రాయి చేసారట. గరివాం రెడ్డిజన సంఘంవారికి సంఘము నిధికిగాను విరాళం ఇస్తామన్నారట. పెందటిది యిగోసంబరాకు బరుకపోలేదు. రెండవది శ్రీకాకుళం పురజనులు చందా వేసుకొని కట్టించుకొన్నారు ఎల్లప్పుడు తీరపెత్తిట రెడ్డి జన పధు నాయకులు పర్లాకిమిడివర్తి రెడ్డి గోజులు చేయుచున్నా శ్రీవారి దర్శనం కాకే దట! శ్రీకాకుళం జిల్లాలోన్నుకు రాజావారు అభ్యర్థులు కావడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. నిన్నచేసిన వాగ్దానాలుకూడా మను పటివలసే ఆపదకొంపల్లు కావుకదా!

* * *

దేశం ప్రపంచమంతా రైతులపట్ల ఆదరణ చూపుతున్నారు. కాంగ్రెసధ్యక్షులు జవహర్ లాల్ నెహ్రూ పండితుడు తన భారాన్ని భూరిదాడు. కొత్త వైస్రాయిగారు మాను గపాకెద్దుల తన స్వంతఖర్చుతో కొనిచ్చి పల్లెలంతా తిప్పుతు దేశం రైతుల వైస్రాయి వంటున్నాడు. దానితో అందరికి లొంద ర పుట్టింది.

* * *

అఖిల భారత ముస్లిం కాన్ఫరెన్స వారు మొన్న ఢిల్లీలో సమావేశమై రైతుల విషయమై ఈక్రింది తీర్మానాలు చేశారు:—

1 వైస్రాయిగారు తన పీదపిలిలో రైతుల సంరక్షణమట్టకై ఇంత వరకు తమ చేసిన కార్యక్రమాలను మెచ్చుకొనుచున్నది.

2 తక్షణ గుర్తింపు పనులయందు డబ్బులేక రైతులు వేసిన బుణములకలదనూ, అప్పులకు అంతిలుముందు రైతులు వేసిన బుణములకై వ్యవసాయము కడ్డీలకలదనూ, రైతు బుణభారము తమకుమించి పెరిగి పోయినదనీ ప్రభుత్వముకాని బుణభార సమస్యను పరిష్కరించుట చాలా అవసరమనీ తమ అభిప్రాయమును తెలియజేయుచున్నది. అఖిలభారత ముస్లిం కాన్ఫరెన్స రైతు ఉద్ధరణకై తీవ్రముగా పాటుబడడానికి నిశ్చయించినట్లు తెలిపింది.

* * *

వ్యవసాయ పరిశోధన కేంద్ర సంఘమువలెనే కేంద్ర గ్రామ పునర్నిర్మాణ సంఘమునుకూడా స్థాపించవలసినదనియు, దీనికి వైస్రాయిగారే అధ్యక్షులుగా మండలిసభ్యులనియు, అసెంబ్లీ సభ్యులద్వారా పార్లమెంటు సభలలో ప్రకటించబడింది. ప్రభుత్వాధికారులు తమపై తెలియజేసినమన్నారు. వైస్రాయిగారు డేరాదూనులో వున్నారు. ఎన్నికలు ఇంకా తర్వాతనే వున్నది. అన్ని పక్షాల వారు గ్రామ పునర్నిర్మాణ అని బయలు దేరబోతారు. రైతులకు యీ భాధ సంవత్సరంలో గ్రామాలు కొంచం కాగానే వున్నట్లుంది.

* * *

ప్రజాపామ్య స్థిర్యవిర్వృద్ధి కొందించుటలో ప్రత్యేకపన్నిహిత సంబంధములు కలిగినట్టి విషయములలో దొరతనమువారును కాంగ్రెసువారును కలసి పనిచేయుట కర్తవ్యమును కలిగించు నిమిత్తము భారత గ్రామాభివృద్ధి సంఘమువలె చేరకలదని వైస్రాయిగారు గాంధిమహాత్ముని కోరినని కొత్తకబంతి వైస్రాయిచేంది. ఇదెంతవరకు సత్యమో కాని భారతీయులలో కొందరిట్టి అభిప్రాయమును కలిగియున్నారు.

రాజ్యతంత్రాధికారి కడిమెళ్ల ఉపన్యాసంవల్ల చాలామట్టి అభిప్రాయములు కలిగినవి.

* * *

మద్రాసులోని గోదావరి జిల్లా 20 తేది రాజమండ్రిలో ఏ జారాయణ రావు (అడ్వొకేటు) గారి గృహమందు సమావేశమై "మద్రాసు ప్రెసిడెన్సీ కాంగ్రెస్వాసుల్ పార్టీగా యుండుటకు నిశ్చయించి కొత్త పార్టీకి సంఘోషణ జరి గారు చాలా కాలంనుండి జస్టిసుపార్టీ కార్యకర్తల పట్ల సానుభూతి ప్రకటించుచుండిరి. జమీందారుల కాయకర్తలలో వీరు పార్టీలో చేసుకొన్నారు. ఎన్నికలు రానున్నాయి కాబట్టి కొత్త బుభాలేనికే మంగళం రాశేమని వీరు తలపెట్టి వట్టుంది.

* * *

గాంధీ మినిస్టరు గారు యస్. మూర్తయ్య పెదవలియారుగారు జస్టిస్పార్టీగా యుని మరో పార్టీ లేవదెత్తడానికి భగ్నంకొన్నారు. వీరికి పీఠాపురం మహారాజుగారి సహాయ్య కలదట. ఇందుకై తీ-నాపూరు, తిరుచునాపల్లి బెల్లాలలో ర్యాటన చేసినట్లు, ఉదకమండలంలోవుండే వాయకులను కొందరిని దర్శించారని తెలుస్తున్నది.

* * *

మాతన వైస్రాయిగారు మంచిచిటుల గ్రామాలలో సంచారము చేయుటానికి జిల్లా అధికారులకు పని తెగ్గించమని విషయమును ఉదకమండలంలో జరుగు కిలెక్టర్ల సమావేశంలో చర్చింపబడును.

* * *

రైలు బండ్లలో ప్రతిపెట్టెలో ఎక్కగలవని ప్రయాణీకుల సంఖ్యను తెల్పుచు బోర్డొకటి వుంది. కాని జనసంకల్పమును ఎంత జాస్తి అయిన రైల్వే అధికారులు దీనిని గమనించడంలేదు. అంతకుముండే ప్రయాణీకులు దీని విషయమై తిరిగి చర్యతీసుకోవడంలేదు. 25 తేది రాత్రి మద్రాసునుండి బయలుదేరిన కలకత్తా మెయిలులో జనసంఖ్య అమితంగా నుండుటచేత ఒక ప్రయాణీకుడు మూడు మాసులు గోలుసులాగి బండిని నిలిపెను. యింతటలన ఎంతబండు బయలుదేరుటకు ఒక గంట అలస్యము పట్టింది. రైల్వే అధికారులు తిప్పు తీసుకుంటున్నారని మాట మాటాడకే పెట్టాలటి తగిలించబడింది. రైల్వే ప్రయాణీకులు యీవిషయం గమనిస్తున్నారని గమనించలేదు.

* * *

తిరుపతిలో కమీషనువారి రిపోర్టు యిండియా దొరతనమునకువేరి పడేండ్లయినను యిప్పటి వరకు దానినిగూర్చి ప్రభుత్వము చాకేమియును చేయుశేదని తెలియుచున్నది. యింత మాత్రానికి ప్రజలదబ్బు వ్యయంచేయడ మెందుకో?

* * *

వైయిజాగ్ జిల్లాలో అనేక గ్రామాలనుండి జమీందారులపట్ల రైతులకు అభ్యంతరము కలుగుచుండిరి చాలా కాలంగా రైతులు వీటిపట్ల వున్నారు. కడకు యీ విధంగా వుండడం లాభంలేదనుకొని ఒకటే తడవలో రెండువేల రైతులనుండి ఒక మైదానములో సమావేశమై, భూములను తిరుగుకొన్నారు.

నము నమకపో

మడకశిర తాలూకా గుడిబండ మండలంలోని పల్లి గ్రామమందోక శ్రీమంతుడు ఆదంబిడ్డలు జన్మించిరి బిడ్డలును కాలంచేయుట మనుమలు నున్నారు.

* * *

1985 పంటలో వీరాను మధ్యరాష్ట్రంలో పాములవలన మరణించినవారు 1207 మంది.

* * *

ప్రపంచ మంతటికిని పెద్దగను చెలిపోయ్యపు తియ్యగనున్నది. దీనిగ్లాసు బరువు 20 టన్నులు దీనిప్యాకింగు బరువు 15 టన్నులు. 1940 లో పూర్తికావచ్చు.

* * *

పంజాబులో నొక బి. ఎ. ప్రతిఅంకడికిని పోయి బూమ్సులకు పాలిమయిస్తు జీవనం జరుపుకుంటున్నాడు.

* * *

మాస్కోనగరంలో గ్రుడ్డివారలకు చనిపోయి వారి గ్రుడ్లు పెట్టబడి గ్రుడ్డితనం పోగొట్టబడుచున్నది.

* * *

కెనడా ప్రభుత్వానాయ నిరుద్యోగులకు వుద్యోగం కల్పించడానికి 10 మిలియన్ల పౌనులను కాంక్షను చేసినారు.

* * *

జపానుదేశంలో వాయుకాము నగరం ఆక్టోబర్ సభ్యుల సంఖ్య 88 వీలో, 28 మంది బంధాలు తీసుకొన్నారని తెలుగులో వున్నాయి.

* * *

అల్జీరియాలో 180 ఏండ్లు వయస్సులు అతను పెండ్లిచేసుకొన వచ్చుంచెను పెండ్లి కూతురు వయసు 25 యేండ్లు ఇతనికి యిప్పటికి 28 బిడ్డలున్నారు. మునుపటి భార్యలందరు చని పోయిరి

* * *

రంగూనులో ఒక గ్రామమందు పండితమహాశయ తొంబాము కలపిల్ల పుట్టి మరణించెను. మూడు కాళ్లు ముఖము, తొండము, పెద్ద కళ్లు రేయి నపిల్లను పోలియున్నదనియు, పెనుభాగము మనిషిపిల్లవలె నున్నదనియు తెలియుచున్నది.

* * *

సౌత్ఆఫ్రికాలో వి. ఎ. ఆ పాలినుకొండి. బంగ్రోతు పనులకొరకై బయలుదేరెను

వెంకటగిరి గుడ్డిపరిపాలనలో.

—()—

బంగారు చెరువు బద్ది బుద్ధిది!

(పొరుపు)

"కిండ్లి యేరు మంచినీరు
కట్టలేని చెఱువుమాది
ఎన్నికదవల నీళ్లుబట్టి
యేడ్చిపుజేను"

అనికీర్తించాడు ఒకకవి.—

మనకోలు దిండ్ల మీమాటలో యీ చెరువుండి. ఈ చెరువుక్రింద ఆయకట్టు యా 1200 ల. వీని క్రింద భూములను పాణాల సుబ్బారామిరెడ్డిగారు యా 20,000 లు ప్రీమియమిచ్చి కొన్నాడు. 1918 లో యా 40,000 లు కిస్తుగట్టాడు. వీనితో దివాలాతీశాడు. అధమాలకే దొడ్డ రామిరెడ్డిగారుకొన్నాడు, కొన్నతో వ్యవహారంచెట్టాడు. చెరువుకాలు చేయిస్తాము అని కబురా యెట్టేటు వారి మాయమాటలు నమ్మికాలు. చెక్కా కాలు చేయించలేదు. రామిరెడ్డిగారునూడ నష్టపడి పోయ్యాడు. యా 800 లు యెట్టేటుకు దక్కాయి.

కాబట్టి మీ చెరువు దివ్యమైన చెక్కా కట్టలేపోవడల కాల్వ అవతలమైపొలములో గండెబడి నీళ్లన్ని పనుగురుపాలు తాను తున్నాయి. ఇటీవల ఆనకట్టకుండెకు దాపు కట్టాలుగాని రాదు. ఈ కొద్దరుళ్లు ఎక్కడ కట్టారో. రు 2500 లు ఖర్చుచెయ్యాలె. ఇంత మాత్రం ఖర్చుపెట్టి చేయించే రు 16000 లు కనమానమొచ్చే గ్రామం మ 11000 లకు దగిరి. ఇప్పుడైనా యీ యెట్టేటుకు కాపుదండి వేక పోతు గండి 2 అడుగులు ఎక్కువట్టి, కట్ట లెవలు ఎక్కించి కాలువలు తిన్నగా తీస్తే యీలాటి పాడుదల పుట్టుకొచ్చేది కాదు. ఈయేట్టేటులో యీలాటి పాడుదలలు బీడు పడ్డాయి. కాపుదేదీ?

జమీన్ రైతు ఉద్యమాన్ని పుట్టించింది, పరిణమ పుట్టించింది యాచెరువే! 1918 వరకు మొదలు యింకమాత్రం వ్యాపారచి రిపేరుచేయించక ఎట్టేటు ఎన్నో విధాల నష్టపడ్డది.

ఓ ఎట్టేటు చెరువులోల్లి! నీవిద్దలం మా మొరవిన రమ్మా! మామాటవింటే మేమాయింత వుల్లగ్నాం టిటామా. నిన్ను వుద్రపోపేకాలనీనిస్తాం. కరబుద్ధి విజాతాయా అన్నాడు కాబ్రహ్మశాయము నిను కాపాడేది మేమా, మాకష్టార్జితాన్నితిని మిమ్ము, మన్మిల అరమాలు పాలుజేసి వరి పిల్లకాయలాకి తల్లి! బాగిండేమా బాగిండి! ఇంక పైకా 6 లక్షల సంతానం చెప్పేమాటలాపినవమ్మా! పాముకిని రొమ్మి గుద్దేవాని మాటలు వినకర్దు. చేసిచేసి మాఅప్పి జీవాలు అరిగిపోయ్యాయి, చివరి పాగ్రిణాల్తో బ్రతికిబ్నాం. ఇంకటపైకా మా గోడు వి టిటా యిరువురం ముఖికవం చేస్తాం, లేదా ధరకంగుడే తీర్చాలె మనయిరువురిగోడు. పట్టలేని పనో కదన్తే యింత మాత్రమైన న్యాయం విప్పి చెప్పినందుక్కూ మన్నించాలెల్లీ!

బెంగాలు క్రిమినలు లా అమెండుమెంటు యాక్టులోని 2 వ సెక్షన్ ప్రకారంది దిగొనంద దీక్షతగారు బంగరాష్ట్రీయ సంఘంమీద బీలు లేకని 26 వేది నిషేధపు టుత్తర్వును [illegible] కారు గావించిరి.

సినిమా వార్తలు.

ఇప్పటికి వెలువడ్డ తెయూగ్ విడుదలైన టాకీలు 22.

1-2. పతి పావిత్రులు, 3. పాదుకా పట్టాభిషేకము, 4. భక్తప్రహ్లాద, 5 శకుంతల, 6-7, కాళిదాసులు, 8. వరకాచురుగ్ధ, 9. అహల్య 10. తులాభారం, 11. సీతాకళ్యాణము, 12 చింతామణి, 13 పతి పశువ్రతాయి, 14. భక్త తుకారాం, 15 లవకుశ, 16, పతి ప్రాణభిక్ష, 17: వాలిసుగ్రీవ, 18 కృష్ణలీల, 19 కాళిదాసులు, 20. భక్త కబీరు, 21. దాశరథి కరుణాపయోనిధి, 22. దాశరథి మహిమంగళకరుణా.

• • •

త్వరలో విడుదల కానున్న టాకీలు:—

1. పతి ప్రాణభిక్ష—భగవాన్‌దాసు, 2. కోకశాపవిమోచనము, 3. లంకాదహనము, 4. రుక్మిణీ కళ్యాణము, 5 పతి తులసి, 6. పాపుర్ణిమా యణం, 7. ప్రేమవిజయము.

• • •

లక్ష్మీ ఫిలిమ్సు కంపెనివారు రంగూన్‌కొడి తీయ్యబయల్దిస్తున్నారు.

• • •

కొచ్చిలోని శ్రీశాక్యభట్ట అమెచ్యూర్స్ వారిలో కొందరు కళ్యాణుల్కుం పాటల్ని టాకీగా తీయడానికి ప్రయత్నిస్తున్నారు

• • •

శ్రీ సూరు ఫిలిమ్సువారు చిత్రీకరియించు పతి తులసి తర్వాత తీయవలసి తెలిదుయ్యది

• • •

లోగ్గ కాంగ్రెసు వంద చిత్రమును ప్రదర్శనము అధికారమును బొంబాయిలో వుండు కలకత్తా ఫిలిం ఎక్సే ఛేంజీవారు పొందిపున్నారు. మద్రాసు యందును యితర ప్రదేశములందును త్వరలో ప్రదర్శింపబడుచున్నది. దీనిలో మోతీలాల్ నెహ్రు, కాంగ్రెసు అధ్యక్షులు పురుషోత్తం దాస్ టాండన్‌గార్లు మహాత్ములు, జాతీయ ప్రముఖులు, జాతీయ పతాకోత్సవము మొదలగు చిత్రములు ప్రదర్శింపబడును

• • •

ఇండియాలో సినిమా వ్యాపారమిద వెట్టుబడి 8 కోట్లు యునైటెడ్ స్టేట్సులో 500 కోట్లు.

• • •

ఇండియాలో సినిమాల వల్ల 20,000 మందికి జీవనం కల్గుతున్నది. యునైటెడ్ స్టేట్సులో 2 లక్షలమందికి పనికల్గుతున్నది.

• • •

ఇండియాలో వుండే సినిమా థియేటర్లు 675. యునైటెడ్ స్టేట్సులో 15,000.

వారిజమలు ఇండ్లస్థలములకను ఖర్చులో సగము ప్రభుత్వమువారు భరించెదరు. ఇందుకు సంబంధించిన ప్రకటన త్వరలో వెలువడును. స్థలము మెట్ట అయితే రు 125 లు, మాగాణి అయితే రు 250 లు ప్రభుత్వమువారు భరించెదరు. స్థలమునకను మిగత కొన్నిలతో సగమురొక్కము చెల్లించి, మిగత సగములో పదింటికి మించని వాయిదాలలో చెల్లించవచ్చును.

• • •

కోటి రూపాయల పెట్టుబడితో మోటారు కాయలు, విమానములు ఇండియాలో తయారుచేయుటకై "ఇండో మోటార్ లిమిటెడు" అను [illegible]

నమ్మకమైన నగల వర్తకులు



గుండాల వెంకటసుబ్బా రెడ్డి గారు
చిన్నబజారు, నెల్లూరు.





నమ్మకమైన నగలు చిరకాలము నిలుచు సిద్ధముగ నున్నవి. కోరిన ప్రకారం తయారుచేసి యివ్వ బడును.

విలువల పవలములతో నగలు తయారు చేసి యివ్వ బడును.



యం. యస్. బీడి.



ఒకసారి పీల్చి చూడండి మీకు యీ యొక్క సువాసన నచ్చును నిజము

ఒకసారి పీల్చి చూడండి మీకు యీ సువాసన నచ్చును నిజము

మిషన్ సున్నము

కట్టు సున్నము 100 కుంటి అడ్డాలు లేక 5 బండ్లు		రూ.	9—0—0
పూత సున్నము	,,	,,	9—8—0
పొడి సున్నము కట్టు సున్నము పుట్టి		...	5—12—0
,, పూత సున్నము	,,	...	6—0—0

సర్టిఫికేటు నెం 13

ధనలక్ష్మి కంపెనివారు మిషన్ సున్నమును నా యిల్లు కొట్టుకొనుటకు సప్లయిచేసి యున్నారు. వారి సున్నమును వాడి ఇప్పటికి సుమారు రెండు సంవత్సరములు అయినది. అది ఇప్పటికిన్ని బాగాయున్నది.

జి. సుబ్బరాయులు నాయుడు,
దండువారివీధి, నెల్లూరు.

సర్టిఫికేటు నెం 14

ధనలక్ష్మి కంపెనివారు మిషన్ సున్నమును నా యిల్లు కొట్టుకొనుటకు సప్లయిచేసి యున్నారు. వారి సున్నమును వాడి యిప్పటికి సుమారు ఒక సంవత్సరము అయినది. సున్నము యిప్పటికిన్ని బాగాయున్నది.

వి. శేషగిరిరావు,
తే 29—4—86 మూలపేట.

సర్టిఫికేటు నెం 15

ధనలక్ష్మి కంపెనివారు మిషన్ సున్నము నా కిరుపది యిల్లు కొట్టుటకు సుమారు వాలుగు సంవత్సరములనుంచి సప్లయి చేసియున్నారు. యీ సున్నము బాగాయున్నది.

ధనలక్ష్మి అండ్ కంపెని, కంట్రాక్టర్సు, నెల్లూరు.

నా సంచారములోని విశేషాలు

రామానాయుడు

మార్చి 2 తేదివారు కరకంబాడి, కృష్ణాపురం ఎస్టేటులోని గుత్తివారిపల్లె, తెరుక్లచెర్వు, తుమ్మగపల్లె, మల్లవరం గ్రామాలు చూచాను. ఇతర ఎస్టేట్లకంటె కొంత సుళువుగా చెప్పాలె. ఏమైనా చెప్పుకోతగినది వుంటె వినిరైతులకు మేలుచేస్తానని చెప్పారట జమీందారుగారు. ఇది విన్నందుకు చాలా సంతోషం.

గుత్తివారిపల్లె రేట్లు మాగాణి రు 9, రు 10, అని విన్నాను. పాయకల రాళ్ల కాల్వనుండి చెర్వుకు రాబడి పొయిదల అగుచున్నది. నీటి వసతి విషయం జమీందారు శ్రద్ధవహిస్తే బాగుంటుంది. రేట్లు చాలాతగ్గాలె. ధాన్యాలకు హెచ్చుధరున్నప్పుడు నిర్ణయించిన రేట్లు గాబోలు. వీటిని జమీందారుగారే సవరించడం చాలామంచిది. మెట్టతోటల రేటు యె 1కి రు 2, 2½; 3 ఉంది. పైర్లవారిలేదు. మంచి అరణ్యముంది. పశువులకు పుల్లరిలేదు; కట్టె, కంప, కలప, ఆకు, ఉచితం. జమీందారు దయాళువు చెపితే వింటాడు అని రైతులన్నారు. ఇది నాకు చాలా ఆనందమేసింది. జమీన్‌రైతు ఉద్యమంలో పనిచేస్తున్నాడని రైతుసంఘ సెక్రటరి టి. గురవారెడ్డి భూముల విషయంలో జమీందారుకు కొందరు దుర్బోధన చేయుచున్నట్టు విన్నాను. ఈలాంటి సేవవు విషయాలందు జమీందారుగారు జోక్యము పుచ్చుకోకుండడం చాలా అవసరం. దుష్టుల సలహాలు ఈలాంటి విషయాలలో వినకూడదని నా మనవి.

మోదుగులపాళెం

ఇది ఒక శ్రోత్రియం. ఇదివరకే పట్టాబంది అయివున్నది. రేట్లు హెచ్చుపంగరట్లుంచి నీటికాల్వ అమరికవిషయం చాలా ఘోరంగాఉంది జమీందారు ఏమి శ్రద్ధపుచ్చుకోవడంలేదు. జప్తీల ఘోరాలు యిక్కడ చాలా హెచ్చుగా ఉంటవని రైతులు చెప్పుకొన్నారు. గ్రామ మునసబే జమీందారుగారి ఏజెంటుగా పనిచేస్తున్నందున చాలా ఘోరంగా ఉందన్నారు. కాల్వత్రోవ్వకలో ప్రతి సంవత్సరం రైతులుపడే బాధ వర్ణనాతీతమని చుట్టు ప్రక్క గ్రామస్థులుగూడా అన్నారు.

కందాడు.

దీని జమీందారు వెంకటగిరి వాస్తవ్యులు శ్రీ రాజా ఇనుగంటి వెంకటాచలనింగారు (రమణయ్యగారు). వీరు కొన్నతర్వాత ఈ గ్రామాలు వీరు చూచినట్టేలేదు. ఈగ్రామ హెచ్చుతరం రు 10, 12 ఉంది. ఈ కాలంలో యింతరేటు భరించడం కష్టం. డెల్టాలలోనె రు 9-8-0 లున్నప్పుడు నాన్‌డెల్టాలో యీరేట్లు చాలా హెచ్చు. మెట్టభూములు యె 1కి రు 3-12-0 లు. ఈ గ్రామప్రక్కన 10 మైళ్ల విస్తీర్ణం మంచి కొండ, గొప్ప అడవులున్నవి. కట్టె, కంప, కలప, ఆకు ఉచితముగా తెచ్చుకొందురు. ఇంటి సామానుకావలసిన తీరవ చెల్లించవలెను. పశువులకు ఆవుకు 0-1-6 లు, మేక 1కి 0-2-0 లు, గొర్రె 1కి -1-0 లు వంతున పుల్లరి చెల్లించవలెను. ఈ పుల్లరి తీసివేయడం చాలా అవసరం. పూర్వం ఉచితంగా మేపుకుంటున్నారు. యిప్పుడుమాత్రం యేల ఉచితంగా పశుమేత యివ్వకూడదు? గత రెండు మూడు ఫసలీలలో ఆర్థికమాంద్యాలను చెప్పుకుంటె కొంత రిమీషనివ్వాల్సి చెప్పారు. ఈ గ్రామ ముఖ్యులు గత

జప్తీను పార్టీకి పనిచేశారు. ఈ మాటు చాలా భాగం తెమలిపోతుంది. యువకులంతా కాంగ్రెసు వైపుకే మొగ్గివున్నారు. పుట్టారెడ్డిగారి బంధుత్వం బాధించకుంటే అంతా కాంగ్రెసుకే మొగ్గుతుంది. మార్చి 2 తేది రాత్రి యిచటనే యున్నాను. ఆరాత్రి ఎవరో అతిథులు గ్రామ చావడిలో వస్తున్నారని కొందరు రెడ్డియువకులు యిల్లిల్లుతిరిగి మధుకరమెత్తి ఆ బాటసారులకు పెట్టిరి. ఇట్లే యీ గ్రామంలో సదా చేయుచుందురట. పల్లెటూళ్ల గౌరవాన్ని దక్కిస్తున్నందుకు యువకులు వంద్యులు. తక్కిన గ్రామవాసులు గూడ యీ యాచారము నవలంబించిన ఎంతయో ఉపకారము సలిపిన వారగుదురు.

మూసిలిపేడు.

యీ గ్రామంగూడ ఇనుగంటి వెంకటాచలనింగారు (రమణయ్యగారు) 1822 ఫసలీలో కొన్నారు. యింతవరకు జమీన్‌దారుగారు యీ గ్రామం దర్శించలేదంట. ఈ గ్రామ శిస్తురేట్లు వ్యవహారం నానా చీకాకుగాఉంది. ఒక పద్ధతీ పాడు లేమీ లేదు ఈగ్రామ శిస్తులు హెచ్చు. పైర్లవారి ములంలోనేగాక మాగాణిలోగూడ ఉంది. 1 తరం మాగాణికి రు 14—1—10, రు 12-0-0 లు రెండు రేట్లున్నవి. కాని ప్రథమ రేటులో రెండవకారు సాగుచేసిన మెుదటికారు రేటులో ½ శిస్తు యివ్వవలెను. రు 12 ల రేటులో రెండవకారు సాగుచేసిన ½ శిస్తు మాత్రమే యివ్వవలెను ముప్పాతిక శిస్తురేటు రెండవకారుకు యిచ్చేపద్ధతి చాలా అక్రమం. భూలోకంలో యెక్కడనో యీలాంటి గుడ్డిజమీందారీలలో తప్ప మరెచ్చటలేదు. 3, 4 తరముల భూములలో అసలే రెండవకారు సాగుచేయ కూడదని మరత్తు ఈ పద్ధతిగూడ మానవ మాత్రులుండే ప్రదేశాలలో యెక్కడ సామాన్యంగా కనపడదంలేదు. యిక్కడ నీటితీర్వ రు 5, రు 10 అన్నట్టున్నది. కాని యీ నీటి తీర్వలోగూడా పైర్లవారి శిస్తుగూడ చెల్లించవలెను. పైర్లవారిగూడ యితర చోట్లకంటె యిక్కడ భిన్నంగాఉంది. కొన్ని జమీందారీలలో ములుములలో మాత్రం పైర్లవారి కద్దు. కాని పైర్లవారితోటి అసలుశిస్తు, నీటితీర్వ కూడా వసూలు చేయడంలేదు. యిక్కడ యి వస్తి ఉన్నవి. పుంజ రు 2-9-3 రేటుగల భూమిలో వరిసేద్యం చేసిన రు 7-8-0 లు పైర్లవారి చెల్లించవలెను. చెరువునీరు తీసుకుంటె నీటి తీర్వ రు 5/-లు అసలుశిస్తు రు 2-9-3, పైర్లవారి రు 7-8-0 లు, నీ టి తీ ర్వ రు 5 లు మొత్తం రు. 15-1-3 అగును. సాగాకుచేసిన అసలుశిస్తు నీటి తీర్వగాక, పైర్లవారి రు 22 లు యివ్వవలెను. అప్పటికి యె 1కి రు 30 లగును. మాగాణిలో శనగ చేసిన తరంశిస్తు పైర్లవారిశిస్తు రెండు కలిపి చెల్లించవలెను. దీనికిమాత్రం నీటితీర్వలేదు. 1 తరం మాగాణిలో శనగ చేసిన రు 21—9—10 లు చెల్లించవలెను. యీ విధముగా శిస్తు విధానము రైతుకు పీల్చివేయుచున్నది. యీ చుట్టుప్రక్క గ్రామాలలో తంకరనిపంగా ఉందిగాని అన్ని గ్రామాలు ఒకేపద్ధతిలోలేవు. ఈ పూరి ప్రక్క గూడ మంచి అరణ్యముంది. పశువులమేతకు పుల్లరి పశువుకు 0-1-0 లు, మేక 1కి 0-2-0లు,

...

తపాలా ప్యాస్పోర్టు

ప్రజలు స్వస్థలములను వదలి యితర స్థలములకు వెళ్లినపుడు పోస్టాఫీసు ద్వారా వచ్చుమణి ఆర్డర్లు, ఇన్షూరుకవర్లు, వగైరాలు తపాలా ఉద్యోగులకు తమ పోలిక తెలియని కారణమున వాటిని తీసుకొనుటకు చాల అవస్థపడుచున్నారు. ఈ యిబ్బందిని తొలగించుటకు తపాలా శాఖవారు క్రొత్తపద్ధతిని అమలు పరచుచున్నారు. పనిమీద యితర స్థలములకు వెళ్లుచుండు ప్రజలకును, కంపెనీ ఏజెంట్లకును, యాత్రికులకును ఈ పద్ధతి అనుకూలముగ నుండును.

ప్యాస్పోర్టు ఒకటి యివ్వబడును. దీనియందు విలాసదారుని ఛాయచిత్రముండును. దీనివలన ఏ తపాలాఫీసు వారైనను విలాసదారుని పోలికను గుర్తించుటకు వీలుండును. ఇతర స్థలములకు వెళ్లదలచువారీప్యాస్పోర్టులను ముందుగా తమ స్వస్థలములలో నుండు తపాలాఫీసునుండి పొందవచ్చును. వెల రు 1 ఒక ప్యాస్పోర్టు 3 సం ఉపయోగపడును.

కన్య సివిల్ జైలులో నుంచబడుట

పెషావరు దగ్గర ఠానులో 15½ సం॥ వయస్సుగల హిందూబాలికను అపహరించిరను నేరము కొందరు మహమ్మదీయులపై నారోపింపబడి విచారణ జరుగుచున్నది మహమ్మదీయులు మేజస్ట్రీటుపై తిరుగుబాటు చేసిరి. తరువాత వీరి నాయకులు తాముచేసిన దుష్కార్యమునకు పశ్చాత్తాపం పొందుచుండుట క్షమాపణకోరి ఈబాలిక ప్రస్తుతము సివిల్ జైలులో నుంచబడుచున్నది. అటులచేయుట అపిల్లకే శ్రేయస్కరమనియు, లేనిచో ఆబాలిక నిమిత్తము హిందువులు, మహమ్మదీయులు అనవసరముగా కలహించెదరనియు, మతము మార్చుకొనవలెనని ఆపిల్ల బలవంతపెట్టబడుచున్నదను వదంతి నిరాధారమనియు, ఆ పిల్లకు సంపూర్ణ స్వాతంత్ర్య మీయబడినదనియు ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

గూడా పూర్తిగా చెడిపోయినవట. జమీందారుగారు వెంటనే రిపేరు చేయించడమేగాక హెచ్చు శిస్తులు తగ్గించడం, పైర్లవారి తీసివేయడం, రెండవకారునుగూర్చి ఉండే అక్రమ విధానం రూపుమాపడం, ఆనాది ఆచారాన్ననుసరించి పశువుల వగైరాల నుచితంగా మేపనీయడం చాలాఅవసరం. కట్టె, కంప, కలప, ఆకు ఇక్కడగూడ ఉచితంగానే యిస్తున్నారని విన్నాను. పూర్వపు జమీందార్లు ఏవిధమైన ఏర్పాట్లు చేసియున్నవాటిని తొలగించి జమీందారుగారు ప్రజారంజకులై వినుతికెక్కాలని కోరుతున్నా. ఒకమాటు జమీందారుగారు ఆ గ్రామాల్లో మకాంచేసి రైతులు చెప్పుకునేదేమో వినడం మంచిది. యెక్కడ మూసిలిపేడు, యెక్కడ వెంకటగిరి. అందరు రాగలరా? సాధ్యమా?

...



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను బలమున్ను, ఆరోగ్యము నిచ్చును.

అన్నిస్థలములందు దొరకును.

ప్రొప్రయిటరు:—

కె. టి. డాంగర్ అండ్ కో,

గిర్‌గాం-బొంబాయి.

కేసరి రత్నత్రయము

లోధ్ర

గర్భాశయరోగ నివారిణి

స్త్రీలకు గలుగు ఋతుశూల, అధిస్రావమగుట, అకాలబహిష్టు, మైల జాస్తిగాను, తక్కువగాను పోవుట, కనుమరుగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, మూత్రకావరము, కీళ్లనొప్పులు, అరికాళ్ల అరచేతుల మంట మొదలగు స్త్రీ ధర్మవ్యాధులను కుదుర్చును.

వెల 12 డో రు 3; 6 డో రు 1-10-0

అమృత

రక్తశుద్ధి ద్రావకము

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్లనొప్పులు, పొడుదురదలు, శైత్యావరణములు, బలహీనతలు, నిస్సత్తువ, కడుపులోమంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును.

వెల 12 డో రు 3; 6 డో రు 1-10-0

అర్క

సర్వజ్వర నివారిణి

వాత, పిత్త, కఫ, విషమ, శీత, చలిజ్వర, ఆగంతుకాది సమస్త జ్వరములను నివర్తించును.

వెల 6 డో 2-8-0; 3 డో 1-8-0

1 డో 0-8-0

కేసరి కుటీరం

ఎగ్మూరు :: మద్రాసు

ఏజంటు:-

...నర్సు సీతారామ జనరల్ స్టోర్సు,

మెయిన్‌రోడ్డు, బెజవాడ.

భగవద్గీత విమర్శ

విశ్వరూపము

(సోహంస్వామి)

అనువాదకులు: కాపులూరు రామచంద్రారెడ్డిగారు

(సుబోధిని పత్రికాముఖమున వెలువడుచుండిన ఈ వ్యాసమునందలి మార్చి 12వ తేది సంచికయందు "నిష్కామ కర్మ" శీర్షికగల వ్యాసము ముగిసెను.)

వాల్గు వేదములందును బ్రహ్మము విశ్వరూపముగను, విరాడ్రూపముగను వర్ణించు మంత్రములనేకములు గలవు.

"విశ్వతశ్చక్షు రుతవిశ్వతోముఖః, విశ్వతో బాహు, రుతవిశ్వతస్పాత్."

"సంబాహుభ్యాం ధమతి సంపతత్రైర్ద్యావా భూమీ జనయన్ దేవ ఏకః"

"సభూమిం విశ్వతో వృత్వా అత్యతిష్ఠ ద్దశాంగుళమ్." ... తథా లోకా అకల్పయన్"

"సహస్రశీర్షా పురుషః సహస్రాక్షః సహస్రపాత్ సభూమిం సర్వతస్స్పృత్వా అత్యతిష్ఠ ద్దశాంగులమ్."

"బ్రహ్మణా భూమిర్విహితా, బ్రహ్మద్యౌరుత్తరాహితా, బ్రహ్మేదం ఊర్ధ్వం తిర్యక్చ అంతరిక్షం వ్యచోహితమ్"

(ఋగ్యజురథర్వములు)

ఇట్టి కారణసత్తయే (బ్రహ్మమే) జగద్రూపమున (కార్యరూపమున) విభక్తమై యుండుటయు, వ్యాపకమగుటయు, నిట్లు కార్య కారణముల భేదములనటయును పై మంత్రముల యాశయమైయున్నది.

ఉపనిషత్తుల యందును నిట్టి వర్ణనలనేకచోట్ల గలవు. "అగ్నిర్మూర్ధా చక్షుషీ, చంద్ర సూర్యౌ దిశః శ్రోత్రే వాగ్వివృతాశ్చ వేదాః వాయుః ప్రాణో హృదయం విశ్వం అస్యపద్భ్యాం, పృథివీ హ్యేష సర్వభూతాంతరాత్మా"

"సర్వతః పాణి పాదంతత్, సర్వతోక్షి శిరోముఖమ్, సర్వతః శ్రుతిమల్లోకే సర్వం ఆవృత్యతిష్ఠతి."

"విశ్వమూర్ధా విశ్వభుజో విశ్వపాదాక్షి నాసికః, ఏకశ్చరతి భూతేషు స్వైరచారీ యథా సుఖమ్"

"అస్యాగ్ని రాస్యం ద్యౌర్మూర్ధా ఖం నాభిః చరణౌ క్షితిః, సూర్యశ్చక్షుర్దిశః శ్రోత్రే తస్మైలోకాత్మనే నమః"

(వివిధములగు ఉపనిషత్తులనుండి)

ఈ మంత్రములెల్లను కేవలము ఋషి కల్పనలు. అసత్యములు. కానియే వీని నవాంతర వాక్యము లనియందురు. యోగి సమాధియందుండి యుత్థితుడైన యపుడు, అతనికి జగద్భిన్నమగు స్వీయ దైహికానుభూతి గలుగగా నపుడతడీ యానందము, నాశనము, సూర్యచంద్రులు నక్షత్రములు, దిశలు నాక్షత్రములు, వేదము సాధనము, పక్షిన్యాసాదములని యిట్లు స్వీయ దేహమందు విశ్వరూప భావనాసాగరము గల్పించి యందు దెలియాడునేని, యిందకని కేవల కల్పనయే యనుట నగుచున్నది. ఎలయన సమాధిస్థుడైయుండు యోగికి విరాడ్రూపోప లబ్ధి సహజమైయుండును. కాని యా విరాడ్రూపమను భావ భావములచే గ్రహించునప్పుడు తిరస్కారము పవన్నమగు చుండుటచే నిట్టి వర్ణనలు మిథ్యకే యగుచున్న యవి. రజ్జు సర్ప భ్రాంతి గ... దాపోషితమగు సర్పబుద్ధి తొల... నట్లే, భ్రాంతి నశించిన రజ్జువ...

యవశిష్టమగును. కాని ఏకకాలమున నే రజ్జు సర్పములు రెండును అను భూతములు గాజాలవనుట సిద్ధము. ఇట్లే జ్ఞానికి ఏకకాలముననే జగద్బ్రహ్మలు రెండును సమభూమితలుగా నోపవని, ముందే రూపింపబడియెను. ఇటు నీ శృతివాక్యము ద్రష్టవ్యము.

"పరాంచిఖాని వ్యతృణత్ స్వయంభూః తస్మాత్పరాఙ్ పశ్యతి నాంతరాత్మన్. కశ్చిద్ధీరః ప్రత్యగాత్మాన మైక్షదావృత్తచక్షు రమృతత్వ మిచ్ఛన్." అనగా ఇంద్రియ మనములు బహిర్ముఖీనములు. కాన నివి జగద్దర్శనమందే దక్షములై యుండునుగాని యివి ఆత్మదర్శన క్షమములై యుండవు. అంతర్ముఖమొందింప నింద్రియము లెల్లను సామ్యావస్థం జెందును. చైతన్య మయమగు నాత్మయే యపుడు ప్రకాశించును. యోగికపుడు జగత్ జ్ఞానము గలుగదని భావము. స్వాత్మభిన్నతత్వభావ మందునపుడును, ద్వైతబుద్ధిగల యపుడును, వ్యాప్తమగు చేతన సత్తాజ్ఞానమును భూతము గాజాలదు. జీవుడు బహిర్ముఖమున దేహాదులందు జాదగల్గును. క్రోధము,హింస,భక్తి,ప్రేమ మొదలగు మనోవృత్తుల యను భూతులును జీవునకు సహజములైయుండు. కాని ఈ దేహ మనోవృత్త్యాదులె వనియని వ్యవహరింపబడు అతడు(ఆత్మడు)మాత్రము దేహ మనములనెడు ఆవరణములచే నావృతుండై యుండును అజ్ఞానుండగు నతడే (బ్రహ్మము) బ్రహ్మాండమనెడి యావరణముచేతను నావృతుడై యుండును. ద్వైతబుద్ధిచే జగద్దర్శనము గావించునంత దనుకను విశ్వాత్మ చైతన్య మదృశ్యమే. మనస్సునందు జగద్భిన్నతత్వ జ్ఞానము లుప్తమగునపుడు ఆ రూపమును, అద్వయమును నగు నాత్మ సత్తయే యవశిష్టమై యుండును.

పైన నుడివిన, దేవ, పురుష, బ్రహ్మ, ఆత్మ శబ్దము లన్నియు నొకే వ్యాపకమగుచే తన వస్తు ప్రతిపాదకము లగుచున్నవి. వ్యాపకమగు నీ చైతన్యమే కార్య కారణరూపమగు జగద్రూపమున విభక్తమయ్యెను. జడ,చేతనరూపములయందు వ్యంజితుడైయున్న నీ యాత్మని యఖండత్వము ప్రతిపాదించు నిమిత్తమే, నిఖిల బ్రహ్మాండ మతని దేహస్వరూపమని వర్ణింపబడియెను.

"నయత్ర నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి" అను నీ శృతిచే తన వస్తువున కఖండత్వ ప్రతిపాదకమైయున్నది.

"మృత్యోః స మృత్యుమాప్నోతి, య ఇహ నానేవ పశ్యతి, ఈ మంత్రము నానాపదార్థ దర్శన దోషమును వ్యంజిత మొనరించుచున్నది. కాన భూమా ఆత్మ జ్ఞానోపలబ్ధి స్వాత్మభిన్నమై కానోపదనుట నిస్సంశయము. ఆత్మయందు నానాత్వ కేతబుద్ధి యవిద్యామూలకము.

"యత్రహి ద్వైత మివభవతి, తదితర ఇతరం పశ్యతి" "యత్ర త్వస్య సర్వం ఆత్మైవాభూత్, తత్ కేన కం పశ్యేత్ ... తత్ కేనకం విజానీయాత్."

(బృహదారణ్యకోపనిషత్)

గలుగమిచే దర్శనాది క్రియలను గలుగవు. ఇంకను ఉపనిషత్తునందలి ... యేనేదం సర్వం విజానాతితత్ కేన విజానీయాత్, విజ్ఞాతారం అరే కేన విజానీయాత్" ఈ మంత్రముచే ఆత్మ, లేక బ్రహ్మవస్తు వర్ణనీయమని ప్రతిపాదింపబడియెను. సర్వాంతర్యామిత్వము సిద్ధించుటచే ద్వైతబుద్ధి నశించుచుగాన జ్ఞానికి సర్వాత్మ జ్ఞానానుభూతియే నిత్యమైయుండును.

ఇక గీతాగ్రంథమునందలి, విరాడ్రూప, విశ్వరూపములస్థితియు, భగవానుడెట్టి స్థితియం దర్జునునికి విశ్వరూపము జూపినదియు, అర్జునుడెట్టి భావముచే నీ విశ్వరూపదర్శనము గావించినదియు, నను నీ విషయముగూర్చి యిట సవిస్తరముగ విచారింపబడును.

"విష్టభ్యాహ మిదంకృత్స్నం ఏకాంశేన స్థితో జగత్" అనగా నాదగు నొకయంశమున నీ బ్రహ్మాండమెల్లను ధరియించి యున్నానను నీ భగవద్వాక్యము శృతికి ప్రతిధ్వనిమాత్రమే.

"పాదోస్య విశ్వాభూతాని, త్రిపాదస్యామృతందివి." ఋగ్యజుర్వేదముల యందలి పై మంత్రముచే నీ బ్రహ్మాండము బ్రహ్మమునం దేకాంశమున స్థితమనియు, తక్కుంగల పాదత్రితయమును, అమృత, బ్రహాండముల కతీతమనియు ప్రతిపాదింపబడినది.

"అర్థేన విశ్వంభువనం జజాన" (అథర్వవేదము) అనగా నీలోకము బ్రహ్మమునందలి యర్ధాంశమని భావము:—అర్ధాంశ చతుర్థాంశముల కెట్టి నీ పరస్పర విరోధములగు వైదిక ఋషివాక్యములందించియే చతుకుండగు భగవానుడు "ఏకాంశే" యని ప్రయోగించెననుట తెల్లము. కాని అజ్ఞేయుండును, అవ్యక్తుడును, అనంతుడును నగు బ్రహ్మవస్తు వార్ధాంశ చతుర్థాంశములయం దెట్లు విభాజితము గాగలదో తెలియరాదు. ఆత్మజ్ఞుడగు యోగి అనంతమగు నాత్మవస్తువునందే తాదాత్మ్యము బ్రాపించును. "బ్రహ్మవేద బ్రహ్మైవభవతి" కాన యే యోగికపుడు "విశ్వభూతాని" జగత్ జ్ఞానములుప్తమగునటు. అజ్ఞ జీవుడు ద్వైతజ్ఞానమునందు కతనే ఆత్మస్వరూపోప లబ్ధిం గాంచజాలడు. అనంతి వస్తువునందంశరు విభాజ్యము. ఇంగు అంశత్వ అనంతత్వాదుల యనుభూతియే అసంభవము.

పై మంత్రములకు భావమునొనరించుచు మహీధరాదులు... "సత్యమ్ సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ, ఇతి ఆమ్నాతస్య పరబ్రహ్మణః, ఇయత్తయా అభావాత్, పాదచతుష్టయం నిరూపయితు మశక్యం తథాపి జగత్ ఇదం బ్రహ్మరూపాపేక్షయా అల్పం ఇతి వివక్షితత్వాత్ పాదత్వ ఉపన్యాసః" అని వ్రాసిరి.

అనగా బ్రహ్మాండమునం కంటెను బ్రహ్మము అత్యంతము బృహత్పరిమాణయుతము అనియే పై అర్థవాక్య తాత్పర్యము. అట్లైనో నీ బ్రహ్మాండమే సాంతమును, పరిమితమును ననియా! అన్యోన్యాకర్షణ నియమముచే నిరంతరము భ్రమణశీలమును, సంఖ్యాతీతమును నగు నీ సౌరమండలమును (Solar System) లెక్కింపగల్గువారెవరు! అఖండమగు నీ బ్రహ్మాండమున కొకహద్దును నిర్ణయింప సమర్థుడెవడు! నేటివరకు భూతలమునందెందరో సర్వజ్ఞులు సిద్ధులు,అవతార పురుషులునగు మహానుభావు లవతరించి యుండిరి. వీరెల్లరును, స్వర్గ, నరక, వైకుంఠ, కైలాసాద్యనేక అదృష్ట (అప్రత్యక్ష) లోకములంగూర్చి వర్ణించియుండిరి.

(సశేషము)

కడపలో నీటికరవు

కడపలో ప్రజలు నీటికొరకు అనేక యిబ్బందులు పడుచున్నారు. నీటికొరకు అన్నిపనులు మానుకొని కొళాయివద్ద ప్రజలు కాచుకొని యుండవలసియున్నది. తెల్లవారుజామున లేచి కొళాయి వద్దకు మగ్గని అభ్యుదయ ప్రాణము పిసిగి పిల్ల ... దొరకక కొట్లాడుకొని బిందెలు పగులగొట్టుకొని పోవుచున్నారు. ఒక్కొక్క కొళాయి దగ్గర కనీసము మూడు కల్గు దండెల బిందెలైనా వుండును.

కొమ్మలపూడి పంచాయతీ ప్రెసిడెంటు.

పంచాయితీ ఆఫీసరు గారు ఆలస్యం చేసిచేసి చివరకు ప్రెసిడెంటు ఎలెక్షన జరిపారు. పార్టీలు లేని కొంపగానట్టి యేకగ్రీవంగానే కాంగ్రెసు పార్టీవాడైన కనుపూరు వెంకటరెడ్డిగారిని అధ్యక్షుడుగా యెన్నుకొన్నారు. మరుగ్గామానికేని కాంగ్రెసు గౌరవం దక్కించవని ఆశిస్తున్నాం.

—పౌరుడు.

నకలుమందులను చూచి మోసపోకుడు! నాపేరును గమనించుడు!!

ఆలశించిన ఆశాభంగము! త్వరపడి నేడే కార్డు వ్రాయుడు!!

స్త్రీ పురుషులు రమించి ఆనందాబ్ధి నోలలాడుటకు

రతికేళికి సుఖానంద ధాతువృద్ధి సంజీవిని

యీ దివ్యౌషధము గొప్ప గోసాయి స్వాములవారి వలన అనేక వనమూలికలతోను బంగారు భస్మములతోను పంజాబు దేశములలోవుండు పలువిధములైన మిశ్రితములతో తయారుచేసి భాగ్యవంతులకున్న బీదలకున్ను కాలమనుసరించి స్వల్పధరలకు విక్రయించుచున్నారము యీ దివ్యౌషధమును భుజించిన కలుగు సుఖముచెప్పనగా! సరియైన యింద్రియమున్న, స్వప్నములో సంభోగించునట్లు స్వప్న స్ఖలితమగుటను కాదు. అమితమైన శ్రేణుకతో వుడుకు తగిలినచో స్ఖలితమగును. మూత్రములో ధారముతలె యింద్రియము వచ్చుటను సంభోగ కాలమునందు యెంగ్యానము వచ్చుట సంభోగమైన తర్వాత బలహీనము వలన గలుగు నడుము కాళ్లు చేతులు నొప్పులు వదులుట వీర్యపటుత్వము కలిగించుటకును నపుంసకత్వముపోయి పురుషత్వము గలవారై అర్ధగంటలో వీర్యము రాయివలె గట్టిపరచి సంతానములేని వారలకు సంతానము గలుగచేసి యింద్రియపుష్టిని గలుగజేయునని గ్యారంటు యిచ్చెదము. మా దివ్యౌషధములవలన గుణము కాదని నిరూపించువారికి తిరుగు పంపు సైకము వాపసుచేసెదము.

20 దినములకు వచ్చు ఔషధము ... రు. 2—8—0

తపాలాచార్జి వుచితం పత్యము ఏమిన్ని లేదు.

మరా:—కొందరు గొప్పగుమాస్తులు 0-0-9 ఇచ్చి తేవి పోష్టుకార్డు దంబముగా వ్రాసి ఔషధము దొంగలించి వచ్చినదే కాకను వేయుచున్నారు అందువలన మాకు చాలా నష్టకరమగుచున్నది. కాబట్టి ముందుగా ఇతరూపాయి అడ్వాన్సు పంపువారికి ఔషధమును పంపబడును.

... బందుకోట, నెం 28రు వెంకటేశ ... థి, జి. పి. ఓ. మద్రాస్.

విజయనగరం రాజాగారి ప్రతిఘటన

తన పిల్లలను విద్యకై ఇంగ్లాండుకు పంపకూడదనుట

విజయనగరము సంస్థానమును కోర్టాఫువార్డ్సు పరిపాలనక్రింద గత అక్టోబరు నెలలో మద్రాసు ప్రభుత్వమువారు చేర్చిన తరువాత అట్లు చేయుట అక్రమమనియు కోర్టాఫు వార్డ్సువారు తమ వ్యక్తి స్వాతంత్ర్యము వంటు గాని తమ సంస్థానములో గాని ఎట్టి జోక్యము కలుగజేసుకొనకుండ ఇంజెంక్షను ఆర్డరు యిప్పించవలెనని శ్రీ రాజావారు విశాఖపట్నము ప్రిన్సిపలు సబ్ జడ్జికోర్టులో దావా యొకదాని పిటీషనును గత నవంబరులో దాఖలుచేసిరి. న్యాయశాస్త్ర ప్రకారము ప్రభుత్వమువారి కీయవలసిన రెండు నెలల నోటీసు ఈయలేదను కారణమున దావా కొట్టివేయబడెను. ఆ తరువాత సక్రమముగా రెండు నెలల నోటీసు ప్రభుత్వమువారికిచ్చి రాజావారు మరల దావా వేసిరి. ఆ దావాలో తమ పిల్లల విషయమై కోర్టాఫు వార్డ్సువారు ఏవిధమగు జోక్యము కలుగజేసుకొన రాదనియు తండ్రియు గార్డియనును అయిన తానే వారికా గోగుల చూచు అధికారము కలవారమనియు, కోర్టాఫు వార్డ్సు వారెట్టి జోక్యమును పిల్లల విషయమున కలుగజేసుకొనకుండ ఇంజెంక్షను యీయవలెననియు పిటీషను పెట్టిరి. కోర్టాఫువార్డ్సు పక్షమున గవర్నమెంటు ప్లీడరుగారు రాజావారి దావాయును, పిటీషనును న్యాయశాస్త్ర విరుద్ధముల నియు, చెల్లనేరవనియు పిటీషను పెట్టిరి. దావా ఈ సంవత్సరము జూలై నెల 30 తేదికిని పిటీషను జూలై రెండవ తేదికిని వాయిదా వేయబడెను. ఇట్లుండగా ఈలోపున 23-4-36 తేదిని రాజావారు ప్రిన్సిపలు సబ్ జడ్జి కోర్టులో స్వయముగా హాజరై తమ పిల్లలను అనతికాలములో కోర్టాఫు వార్డ్సువారు విద్యకొరకు ఇంగ్లాండు పంపనున్నారనియు, బాల్యావస్థలో పిల్లలను వారి దేశము నుండి దూరపంపుట సక్రమము కాదనియు, ఇంగ్లాండులో నేర్పు పాటివిద్య ఇండియాలోకూడ కలదనియు, ఇంగ్లండులోని శీతల వాతావరణము యింగ్లీషువారే భరించలేక దక్షిణ ప్రాంతముకు తేచిపోవుచుండునపుడు తమ పిల్లలు ఆ శీతలమును భరించలేరని వేరుగ చెప్ప నక్కరలేదనియు, యిపుడు పిల్లలకు తగు క్రమ విద్యాశిక్షణ యివ్వబడుచున్నదనియు, తమ దావాలో పిల్లల సంరక్షణ ఒక ముఖ్యవిషయమై యుండగా దావా పర్యవసాన కాలమునకు ముందు పిల్లలను ఈకోర్టు జ్యూరిస్ డిక్షను నుండి మరియొక దేశముపంపుట అక్రమమనియు, అట్లు వారిని తమ దగ్గరనుండి తీసుకొని పోవుటవలన తమకు అపారమయిన మనస్తాపము కలుగునదియు, అందువలన దావా పర్యవసానము తేలులోపున పిల్లలను యింగ్లాండు పంపకుండ ఉండునట్లు ఒక టెంపరరీ యింజెంక్షను ఈయవలెననియు ఒక పిటీషను పెట్టిరి. ఆ పిటీషను ప్రిన్సిపలు సబ్ జడ్జిగారి యెదుట 24 తేదీని విచారణకు వచ్చెను.

శ్రీ రాజావారు స్వయముగ కోర్టుకు విచ్చేసిరి. ప్లీడరు గవర్నమెంటు ప్లీడరును ప్రశ్నింపగా ఈ విషయమై తమ కేమియు తెలియదనియు, కోర్టాఫువార్డ్సు మేనేజరుగారైన జిల్లా కలెక్టరు గారిని సంప్రతించినగాని తానేమియు చెప్ప లేననియు, కలెక్టరుగారు గ్రామాంతరమున కలరని యు వారైనను కోర్టాఫు వార్డ్సువారిని [illegible] వినగాని ఏమియు చెప్పజాలరనియు చెప్పి[illegible]

రైతులకు జవహర్లాల్ గారి ఉద్బోధము.

కాంగ్రెసు అధ్యక్షుడు జవహర్లాలు గారు గత నెల 26 తేదిన నాగపురము దగ్గరయుండు బూటీ బోరీయను గ్రామమునకు వెళ్లిరి. 5 వేలమంది రైతులు చేరి అభినందనల నిచ్చిరి.

వ్యవసాయదారుల దుస్థితి నానాటికిని హెచ్చుచున్నదనియు, దీనిని రూపుమాపుట కొక ఉపాయము కలదనియు, అధికారము కొద్దిమంది ధనికుల చేతులలో నున్నంతవరకు రైతులు వారికి లోబడియుండక తప్పదనియు, రైతు ప్రతినిధులద్వారా రైతులకు అధికారము సంక్రమించినచో వారి కష్టములు తొలగునదియు, అదియే స్వరాజ్యమనియు, కాంగ్రెసు వారట్టి స్వరాజ్యము నకై కృషి చేయుచుండిరనియు తెల్పిరి. రైతులు రైతుసభలను స్థాపించి గమ్యస్థానము చేరుటకు కాంగ్రెసు వారితో సహకారము కల్పి కృషి సలుపవలెననియు కాంగ్రెసు సంస్థలును రైతు సంస్థలును చేతులుకలపి పని చేసినయెడల తమ శక్తి అధికమగుననియు, స్వరాజ్యము శీఘ్రముగా చేకూరుననియు తెల్పిరి.

మునిసిపలు ప్రాంతములందున్న, అవసరమైన చోట్ల ప్రక్కరోడ్లను నిర్ణయించుటకు నూపరింటెండగు యింజనీరు కలెక్టరులతో సలహా గావించి స్కీములకు తయారుచేసి పంపవలసినదిగ ప్రభుత్వమువారు అన్ని మునిసిపాలిటీలకు ఉత్తర్వు గావించియున్నారు.

శ్రీ రాజావారు వాదించుచు, తమ పిల్లలను తమ దగ్గరనుండి పంపివేయుట ఉచితము కాదనిరి. మాతృభాషలో గరుపనివిద్య వారికి నిత్యజీవితమున అనుకూలముగ ఉండనేరదనియు చెప్పిరి. మరునటి దినముకుండి కోర్టులు కట్టివేసెదరుగాక ఈలోగా కోర్టులు లేని సమయములో కోర్టాఫు వార్డ్సువారు పిల్లలను పంపివేసిన తామేమియు చేయుటకు వీలుండదు కాన యింజెంక్షను ఆర్డరు యిప్పించవలెననియు కోరిరి.

కోర్టువారు ఉభయ పక్షములవిని గవర్నమెంటుపక్షము వినకుండా ఏక్సపార్టీ ఆర్డరు ప్యాసుచేయుట తమకు యిష్టములేదనియు, స్వాభావికముగా తండ్రిగారయిన రాజావారి వద్దనుండి యీ దావా కాలములో పిల్లల విడదీయుట భావ్యము కాదనియు, కోర్టులు కట్టివేయుచున్నారు కాన కోర్టాఫు వార్డ్సువారు పిల్లలను ఇంగ్లాండు పంపునెడల రాజావారికి 15 రోజులు ముందుగ తెలియచేయవలెననియు, అట్టిచో రాజావారు హైకోర్టును యింజెంక్షనుకొరకు కోరుటకు అవకాశముండుననియు ఉత్తర్వుచేసిరి. యీ ఉత్తర్వు [illegible]



రాపూరు వార్తలు.

(పురవాసి.)

ధాతు సంవత్సరం తాలూకంతా క్షామాన్ని ప్రసాదించినా మాకు క్షేమాన్నే ప్రసాదించింది మంచి డాక్టర్ను ది పి. పోయిన డాక్టరు "ప్రయోగంబేకా దా జ్వరాలను" అన్నట్టు ముందుపాఠ్యాలు యీ సర్కారు గ్రామమంతా. మహారాజా కొత్త డాక్టరు పేదా సాదనంతా ఆదరంతో చూచి చికిత్సచేశారు. పాత మంత్రసాని పోవడం స్త్రీలోకం ఒప్పుకోవడంలేదు.

సత్రం.

కృతయుగంలో కట్టడం ప్రారంభించబడిన మా లోకల్ ఫండు సత్రం, మహానుభావుడు పలగాని లక్ష్మయ్య ధర్మాన ఈ కలియుగ ప్రథమ పాదంలోనే పూర్తి అయింది మా అదృష్టంచేత.

జమాబంది.

యీ తాలూకా జమాబంది గత మార్చి 10 తేది నుండి 28 దాకా జరిగింది. జమాబంది ఆఫీసరు తహసీలుదారు ఎంత మంచివారైతేనేం రివిన్యూ యిన్స్పెక్టరు వేపకొమ్మ వక్రించినపుడు రైతులమీదుండే పాతకోపంతో ఎండిపోయిన గిలకపాటి చెరువుక్రింద మాగాణికి చార్జి చేయించే తీరాడుగా యేదో ఒక మిష పెట్టి. విషయాన్ని గమనించే అధికారులేరి ఈ కాలంలో?

మహమ్మదీయ స్కూలు.

మహమ్మదీయ బాలురస్కూలు లేకపోయినా తీరాలు యిటీవాడుగలు తప్పక ముడుతూ నేయుచున్నవి. పిల్లలు రావడంలేదని మాస్టరు కూడా వారికాడట ఇక అతని తిప్పేముంది. తన ఎస్టేటు వ్యవహారాలే చూచుకోని దొరలకు జిల్లాబోర్డుకూడ పెత్తనం గడితే యింతకంటే బాగుంటుందా? యీ విషయం మా మెంబర్లెవరుకోరు ప్రెసిడెంటుకు కోపమొస్తే తమ కార్యాలకు భంగమని కాబోలు.

కలకత్తాయందు కాళీ దేవాలయమున పూజ జరుగుచుండగా ఒక యువకుడువచ్చి కత్తితో తనగొంతును కోసుకొన నారంభించెను. ప్రక్కనున్నవా రడ్డుపడి తప్పించిరి.

⁂


తిరువాన్కూరు సంస్థానమందు సింగాణి ఫ్యాక్టరీ స్థాపించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

హరిజనులు మతము మార్చుకొనరాదు

హరిజనుల రాజకీయోన్నతి గురించి ఎం. సి. రాజా గారొక ప్రకటన గావించిరి. అందు హరిజనులు మతాంతరముల స్వీకరించుట యనుచితమనియు, సవర్ణుల హృదయము మార్చుటకు యత్నించవలెననియు, హరిజనుల పట్ల చేసియుండిన అపరాధములకై సవర్ణులు పశ్చాత్తాప పడుచున్నారనియు, ఇది చాలవరకు గాంధిమహాత్ముని ప్రయత్న ఫలితమని అంగీకరింపక తప్పదనియు, ప్రభుత్వమువారు కూడ హరిజనుల అభివృద్ధికి తోడ్పడుచున్నారనియు తెల్పిరి.

హరిజనులు తమ బాలికలకు వీలైనంతవరకు విద్యను చెప్పించవలెననియు, త్రాగుడు మొదలగు దురభ్యాసములు మాని శుచిగా నుండవలెననియు, మిత వ్యయముచేసి మిగిలినది దాచుకొనవలెననియు, ఇండ్లు కట్టుకొనుటకు, వ్యవసాయమునకు భూములను సంపాదించు కొనవలెననియు కోరిరి.

హరిజనులు తమ సంఘమును బలపరచుకొనవలెనే గాని హిందువులకు నొప్పి కలిగించు చర్యలకు గడంగ రాదనియు, కెనడా, ఆస్ట్రేలియా, మొదలగు దేశములతో వలెనే ఆంగ్ల సామ్రాజ్యాం తర్గతమయ్యు, సంపూర్ణ స్వాతంత్ర్యము భారత దేశము పొందునట్లు హరిజనులు పాటుపడవలెననియు తెల్పిరి.



తలమెరుగునకు వుపయోగించుకొన్న పార్శ్వపు తలనొప్పి కండ్లుమంటలు చిరకాలముండి బాధించు తలనొప్పులను నివారించి కంట్రోలను ముమ్ముల వలె పెంచును.

4 ఔన్సుల సీసా రు .0-8-0.



కండ్లకు కాటుకగా నుపయోగించిన మసకలు చీకటి, తిమిరములు, నీరుకారుట (కార్నియా) మొదలగు మార్పులకు సంబంధించిన కంటి వ్యాధుల నపోగొట్టును.

విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల,
[illegible] బ్రాంచి
ప్రొ. తు. ట్రంకురోడ్డు, నెల్లూరు

చందాదారులకు

హూలూరుపేట శాఖాశాలలో చందాలు వసూలుచేయుటకు పురిణి ఆదెయ్యగారిని నియమించినాము. చందాలు వారికిరంగా యిచ్చి రశీదు పొందవలెను.

—మేనేజరు.

జమీన్ రైతు
శుక్రవారము.
1–5–36

ఎన్నికల కోలాహలము.

సంస్కరణముల క్రింద రాష్ట్రీయ శాసనసభల ఎన్నికలు 1937 సంవత్సరారంభమున జరుగుననియు, 1937 ఏప్రిలు 1 వ తేదినుండియు రాష్ట్రీయ స్వాతంత్ర్యము అమలులోనికి వచ్చుననియు తెలియున్నది.

ఎన్నికల కోలాహలము దేశమంతటను అప్పుడే జనించినది. క్రొత్త క్రొత్త పార్టీలు పుట్టుచున్నవి. మదరాసునందు "పీపిల్సుపార్టీ" యని యొకటి యస్. మత్తయ్య మొదలియారు గారిచే లేవనెత్తబడుచున్నదియు, "మదరాసు ఫెడరల్ కాన్స్టిట్యూషనల్ పార్టీ" యను పేరిట మరొకపార్టీ ప్రారంభింపబడి యింతకు అధ్యక్షులుగ సర్. ఎ. పి. పాత్రోగారు ఎన్నుకొనబడినటులను వార్తలు తెలుపుచున్నవి. భారత దేశమందున్న మహమ్మదీయ సంఘములన్నియు ఏకమై, అంతఃకలహములను మానుకొని సంఘీభావముతో ఎన్నికలయందు పోటీ చేయవలెనని ప్రయత్నములు జరుగుచున్నవి. కాంగ్రెసు ప్రచారకులు గ్రామములకు వెళ్లి అర్హతగల ఓటర్లందరిని చేర్పించుటకు తగు శిక్షణ ఒసంగుటకై మద్రాసునందు సత్యమూర్తిగారు ఈనెల మూడవ వారమున వేసంగి పాఠశాలను ప్రారంభించెదరని తెలియుచున్నది. యీ వారమున వార్ధాలో జరిగిన భారత కాంగ్రెసు వర్కింగు కమిటీవారు పార్లమెంటరీ కమిటీని నిర్ణయించిరి. ఇందు బాబు రాజేంద్రప్రసాదు సర్దారు వల్లభాయిపటేలు, సి. రాజగోపాలాచారి, నరేంద్రదేవు, బూలాభాయి దేశాయి, మౌలానా అబ్దుల్ కలామ్ అజద్, పండిత గోవిందవల్లభపంతు డాక్టరు ఖాన్ సాహెబు గారలును, రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షులును సభ్యులుగ నుందురు. ఈ కమిటీకి సర్వాధికారములు యియ్యబడలేదు. ఎప్పటికప్పుడు వర్కింగు కమిటీకి తాము చేయుచున్న పనులను దెల్పుచు, ఉత్తర్వు[illegible] చుండ వలెనని నిర్ణయింప[illegible]

ప్రథమఓటరుల జాబితాలు బహుశా ఆగస్టులో ప్రకటింపబడును. అట్లు ప్రకటింపబడగనే, అందు తమపేర్లు లేని ఓటర్లు అర్జీలు పెట్టుకొని చేర్పించుకొనవలసి యున్నది. నూతన సంస్కరణముల క్రింద ఓటర్ల అర్హతలేవో గ్రామములందుండు విద్యావిహీనులకు తెలియదు. ప్రతి జిల్లాయందును కాంగ్రెసు ప్రచారకులను యేర్పరచి, అర్హతగలిగి ప్రథమ జాబితాలలో పేర్లు లేనివారి నందరిని జాబితాలలో మరల చేర్చునటుల కృషి చేయవలసి యున్నది. ఓటర్ల జాబితాలయందు ఉదాసీనము వహించి యుండినచో కడకట చిక్కులు ఏర్పడగలవు. అభ్యర్థులుగ నుండబోవు వారి పేరులే లేకుండ పోవచ్చును. కాన కాంగ్రెసువారును, రైతు సంఘములును, ఈ విషయమై ప్రతి జిల్లాయందును తీవ్రముగ కృషి సలుపవలసియున్నది.

తిరుపతి కమీషనరు

తిరుపతి దేవాలయ కమిటీ అధ్యక్షులు శీతారామిరెడ్డిగారి ఉద్యోగ పరిమితి కాలమునకు రెండు మాసముల ముందే సెలవు పెట్టుటచే వారి స్థానే ఆర్కాటు రంగనాధ మొదలియారు గారిని నియమించిరి. మరి మూడు సంవత్సరముల కాలము వీరుందురు.

రంగనాధ మొదలియారుగారు బిసెంటమ్మ గారి శిష్యవర్గములో చేరినవారు. గత హోమురూలు ఉద్యమములో తీవ్రముగా పనిజేసిరి. అది మొదలు కాంగ్రెసభి మానిగనే యున్నారు. స్వరాజ్యపార్టీ శాసనసభల నాక్రమించినపుడు ఆపార్టీ పక్షమున శాసన సభ్యులుగను, తర్వాత స్వరాజ్యపక్ష మంత్రిగనుండి రాజీనామా నిచ్చి తదాది నిజమైన ప్రజాప్రతినిధిగా శాసనసభయందు పని చేయుచుండిరి. ఇట్టివారిని కమిటి అధ్యక్షులుగా నిర్ణయించుట శుభావహము.

దేవాలయ కమిటీక్రింద జమీందారీ గ్రామను లెన్నియో గలవు అచ్చటి క్లిష్ట పరిస్థితులు వర్ణించుట సాధ్యము గాదు. ఈ అన్యాయపు జమీందారీ పద్ధతి రైతును నాశనము చేయుచున్నది. ఈ ఎస్టేటులోని శిస్తులు మహాఘోరముగ నున్నవి. ధాన్యపుధరలు హెచ్చుగా నున్నపుడు యా 1 కి రు 100 ల వరకు శిస్తు కలిగి యుండినది. ఈ యార్థిక మాంద్యములో సైతము యా 1 కి రు 40 ల వసూలగును. పెదవాడి శిస్తులు యి[illegible]

కేమాత్రము సాయముచేయలేదు. రైతు నాయకుల నోళ్లకు తాళము వేయుటకు మాత్రము పూని మాంగాడివంటి యే యొకటి రెండు గ్రామాల శిస్తులు సెటల్ జేసిరే గాని లెక్కకునన్నియు అటులనే యున్నవి.

నిజమైన దేశభక్తు లనుకొనదగు మొదలియారుగారి హయాములో రైతుల పెనుభూతములవలె మాన్చుచున్న శిస్తుల సెటిల్మెంటు చేసి రైతుభారమును తగ్గింతురని కోరుచున్నాము.

నేడు కాంగ్రెసు, ప్రభుత్వము, సర్వపక్షములు రైతుబాధను గమనించి వారి నుద్ధరించనున్న ఈ దినములలో, అనాది నుండి రైతుబాధల నెరిగిన మొదలియారుగారు ఎంతవరకు ఈ బాధ్యతను నిర్వహింతురో దర్శించుటకు లోకమెదురు జూచుచున్నది.

రైతాంగ విద్యాలయము

ఆంధ్రదేశ రైతాంగ విద్యాలయము ఈనాడు నిడుబ్రోలులో రంగనాయకుల గారి ఆచార్యత్వమున ప్రారంభింపబడనున్నది. రంగాగారు గత రెండు సంవత్సరములుగా ఈ విద్యాలయమును సాగించుచున్నారు. దీని యనుకరణలే నేడు అచటచట ప్రారంభింపనున్నవి. తమిళనాడులో సైతము సత్యమూర్తిగారు ఈశిక్షణాశిబిరమును స్థాపింపనున్నట్లు తెలియుచున్నది. దీనియదార్థ ఉపయోగమును ఆంధ్రదేశీయులు ఇంకను గమనింపకుండుట విచారకరము. ఇట్టి విద్యాలయములు ప్రతి జిల్లాయందునుగూడ ఇకముందు అవసరము. దేశసేవజేయు ప్రతి యువకుడును ఈ విద్యాలయములయందు తర్బీదుపొందుట అత్యవసరము. ఎలెక్షను దినములు సమీపించుచున్నవి. స్వచ్ఛంద సేవకులు వేనవేలు తయారు కావలెను. కాంగ్రెసు కమిటీలును, రైతు సంఘాలును, వెంటనే నిద్రమేల్కొని ప్రతి జిల్లానుండియు హెచ్చుమంది విద్యార్థుల బంపి తోడ్పడుట అత్యవసరము.

విద్యాలయ నిర్వాహకులును రాబోయ్యె ఎలెక్షను వాఙ్మయముగూడ ఈ విద్యార్థులకు గఱపి ఎలెక్షనుకు తయారు చేయుట అత్యవసరము. మఱియు యీ విద్యాలయమున రైతు కుటుంబ నిర్వహణావసర విషయములుగూడ వచ్చే సత్సరమునుండి ప్రారంభించుట అవసరమని మనవి జేయుచున్నారము.

దివాను బెదిరింపులు

వెంకటగిరి దివానుగారు ఏకొల్లు గ్రామవ ళ్లిపుపు రైతులు రిమిషను [illegible]

కలో ప్రకటించుచు దానిపై సంపాదకీయమును వ్రాసితిమి. అందుపై దివాను టి సుబ్బారావుగారు తాము అటులనలేదని ఉత్తరము వ్రాసిరి. అందుపై తిరుగా ఆగ్రాహస్థులకు వ్రాయగా తమరెందుకు అన్నది నిజమేనని తిరుగా వ్రాసిరి. ఆరెండు ఉత్తరములను స్థలాంతరమున ప్రకటించుచున్నారము. వీటినిబట్టి మా విధ్యుక్తమును మేము నెరవేర్చితిమని దివానుగారు సైతము గమనింపకపోరు. విద్యాధికులగు దివానుగారి ఉత్తరములో రైతులయెడ జూపిన దయకు వందనములు. రైతులు హెచ్చు పన్నులచేతను, ఆర్థికదుస్థితిచేతను, ధరల మాంద్యముచేతను నీటివసతుల గోల్పోవుటచేతను బాధపడుచున్నారు. పరాయి ప్రభుత్వమువారు జూపు దయనైనను జమీదారులు జూపకపోవుట విచారకరము. దివానుగారు ఉత్తరములో మరియొకటి వ్రాయుచున్నారు. పంటలు సరిగా పండినచో రిమీషను కేమిటని. కాని ప్రభుత్వమువారు డెల్టా భూములలో యిబ్బడిగా పండిన ప్రదేశాలలో గూడ రిమీషనిచ్చిరి. కాన పంటలు పండినా లేకా యనికాదు, ఆర్థిక మాంద్యము వగైరా కారణముల నాధారపరచుకొనియే రైతులు రిమీషను కోరుచున్నారు. దివానుగారు ఈ విషయమున శ్రద్ధవహించి వెంటనే తగు సాయము రైతులకు చేయుట అత్యవసరము.

కాంగ్రెసు వర్కింగు కమిటీ మీటింగు

ఈవారమున నూతన కాంగ్రెసు వర్కింగు కమిటీ ప్రథమ సమావేశము వార్ధాయందు జరిగెను. సభ్యులలో తీవ్ర భేదాభిప్రాయాలు జనించి మహాత్ముడు రెండు గంటలు [illegible] అనుకూలభావము కలుగజేయవలసి వచ్చెను. ఎన్నికల విషయంలో పార్లమెంటరీ కమిటీ నొకదానిని యేర్పరచిరి. ఇందు సభ్యులు, పటేలు, రాజగోపాలచారి, నరేంద్రదేవ్, భూలాభాయిదేశాయి మౌలానా అబ్దుల్ కలామ్ ఆజద్, గోవిందవల్లభపంత్, రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వీరు వర్కింగు కమిటీకి తమ రిపోర్టులను పంపుచు వారి సలహా ప్రకారం నడచుకొనవలెను. కార్మికుల విషయంలో కృషిచేయుటకొక ఉపసంఘము యేర్పరుపబడెను.

నెల్లూరు జి॥ జ॥ రై॥ సంఘము కమిటీ మీటింగు

పై కమిటీ మీటింగు 4 తేది హూలూరు పేటలో జరుగునని ప్రకటింపబడినది. కాని ఆ తేదిన జిల్లాబోర్డు మీటింగు నెల్లూరులో జరుగుచున్నందున తిరుగా వాయిదా వేయబడినది. తేది ముందు ప్రకటింపబడును:

బ. వెంకటనారాయణరెడ్డి,
ప్రెసిడెంటు.

నెల్లూరుజిల్లా కాంగ్రెసు సంఘము

తే 10—5—36 ది ఉదయం 9 ఘంటలకు నెల్లూరుజిల్లా కాంగ్రెసు కార్య నిర్వాహక సభయు, సాయంత్రం 4 గంటలకు సామాన్యసభయు నెల్లూరులో కాంగ్రెసు కార్యాలయమునందు జరుగును. బోసుగారి నిర్బంధముపట్ల అసమ్మతి తెలుపుటకై తిన్నరాజావారి సత్రంవద్ద బహిరంగ సభ జరుగును.

నెల్లూరు } గ. మవరపు హనుమారెడ్డి.
1—5—36 } ప్రధాన కార్యదర్శి.

వెంకటగిరి దివానుగారి జవాబు.

"నేనన లేదు"

(తే 17-4-86 ది నెల్లూరు కలెక్టరు వద్దకు యిచ్చిన "కస్తూరి రిమినలు లాకోచ్చాలు" యను శీర్షికతో ఒక వ్రాతకు వ్యాపమును, "వెంకటగిరి దివాను చెరచరింపులు" యను శీర్షిక క్రింద సంపాదకీయమును వ్రాయుటకు యిచ్చెడి యున్నది. ఈరెండు వ్యాసములనుగురించి వెంకటగిరి ఎస్టేటు దివానుగారైన టి. సుబ్బారావుగారు ఈ క్రింది కాలమును మాకు వ్రాసిరి.)

నెల్లూరు,
అయ్యా! 18—4—1986.

నెలూరు కలెక్టరు పత్రికయొక్క గతవార సంచిక మీరు చూచితిరి. "కస్తూరి రిమినలు లాకోచ్చాలు" "వెంకటగిరి దివాను చెరచరింపులు" యను శీర్షికల క్రింద రెండువ్యాసములు మీరు రాసిన విషయం నాకు తెలిగించినది. వీరిద్దరు గ్రామరైతులు కస్తూరి రిమినల్ విషయం ప్రస్తావించగా, నేను కోపపడితినను విషయము సర్వజనవిదితము. కస్తూరి వ్యవహారం ఎంతమాత్రము జరుగుచున్నదను సంగతి తెలుసుకొనుటకై రివిన్యూ ఆఫీసరుగారితో కూడా నేనా గ్రామమునకు మార్చి నెల 9 వ తేది మధ్యాహ్నం 3 గంటలకు వెళ్లియుంటిని. అప్పుడు గ్రామములోయుండిన రైతులు నా మోటారు చుట్టును మూగిరి. వారిని కస్తూరి చెల్లించవలసిన నేను కోరగా రిమినల్ విషయమై వారు ప్రస్తావించిరి. ఈ సంవత్సరమందు తిరుగక వానలు కురియుటచే వైరులకు అనుకూలముగయుండి పలితములు రాకుగయుండెనియు, అందువలన రెవిన్యూను అణాపైసలతో సహా చెల్లించలేరనియు తెల్పిరి. ఇంతకు మునుపాయేమో జరుగలేదు ఆ గ్రామమున మేము కొద్దినిమిషములు మాత్రమేయుండి, తరువాత నెలబల్లి గ్రామమునకు వెళ్లితిమి. రైతులతో నేను కఠినముగ మాట్లాడినను వార్త అశ్చర్యకరముగ నున్నది. రైతుపట్ల వాకిల్లప్పమును అభిమానము కలదు. మీరువ్యవ వార్తలు సరియైనవా కావాయని మీరు విచారించుకొనకయే పత్రికలో ప్రకటించుట భావ్యముకాదని తొందర ఒకమాటు వ్రాసియిచ్చాను. ఇట్లు వ్రాసినందులకు క్షమించగలరు.

(సం) టి. సుబ్బారావు.

(దివానుగారి ఉత్తరము చేరినపిమ్మట ఇందలి నిజమును కనుగొనుటకు వీరొల్లు గ్రామమున కొక ఉత్తరము వ్రాసితిమి. ఆగ్రామ రైతు వ్రాసిన జవాబును ఈక్రింద ప్రకటించుచున్నాము. జ॥రై॥సం.)

అయ్యా!

తమరు వ్రాసిన జాబుచేరినది. మీరు గత శుక్రవారము పత్రికలో వేసిన మా వూరిలో వెంకటగిరి దివానుగారు రిమినల్ విషయమై జవాబుచెప్పిన సంగతి మమ్మాటికి నిశ్చయమేనా. వారితోపాటు వారి జవాబు యిచ్చినది. రెవిన్యూ ఆఫీసరుగారు.

ఏళ్లూరు. } మువ్వాల్ల వెంకురెడ్డి.
23—4—86 }

పంచాయతీల ఏర్పర్పు

అన్నిపంచాయతీలలోను వృత్తిపన్ను విధింపబడిన వారందరు పన్ను చెల్లించకపోయినను లోకల్ బోర్డు ఓటర్లగురుతరనియమ్, వారందరిపేర్లు ఓటర్ల పట్టీలో చేర్చరుని కోరిక బోర్డులు యిటీవల వారు అన్నిపంచాయతీలకు తెల్పిరట

నెల్లూరు మున్సిపల్ సమావేశము

నెల్లూరు మున్సిపల్ కమీషనరుగారి యీవారము 8 దినములు సెలవుపెట్టుకొనగా వైస్ చేర్మనుగారధ్యక్షతన సభ జరిగెను. బడ్జటు చర్చించి ప్యానుచేయబడెను. మొత్తముపై టాక్సును 100-కి రు 1½ నుండి 2 లకు అధికరుచుచేసి యెలిమెంటరి పాఠశాలలలో రెండవ సెకండరి గ్రేడు టీచర్లకు గ్రేడు యివ్వగలయునని కమీషనరుగారి ప్రపోజల్ నిరాకరించి, పన్ను చేయకే సెకండరి గ్రేడు టీచర్లకు గ్రేడు యివ్వవలయునని తీర్మానించబడెను

అగ్రిమెంటు ప్రకారం 75 కాండిల్స్ పవరు గల దీపములను ఎలక్ట్రిక్ కంపెనివారు వెలిగించడం లేదని తగాదా యేర్పడియున్నది. కంపెనీవారికి మునిసిపాలిటీవారు యిగా తగాదాను పురస్కరించుకొని కంపెనివారి కివ్వవలసిన చార్జీలలో కొంత విరుపట్టి యుండిరి. నిల్వ వైకం చెల్లించినచో మునిసిపాలిటీకి యెలక్ట్రిసిటి యివ్వడం మానేస్తామని కంపెనీవారు నోటీసిచ్చిన విషయం చర్చకువచ్చి, కంపెనీవారు అగ్రిమెంటుప్రకారం యివ్వక తక్కువకాంతిగల దీపాలను యిస్తున్నారు కాన అసామాపాకి రిఫండు యివ్వాలని తీర్మానించారు. నిల్వవైకం ప్రొవిజనలుగా చెల్లించి, మందు చెల్లించబోవు బిల్లులలోనుండి మినహాయించుకోవాలని నిశ్చయించారు.

—స్వ. విలేకరి.

కన్నెస్తే దురానీ పాపాహెబ్‌గారు, ఆగ్రోద్దు అలా ఎందుకుంటివయ్యా!

o o o

స్వర్ణముఖి దక్షిణ మెంబర్లలో కొందరికి కంట్రాక్టు సంబంధాలున్నయిటనే అధ్యక్షులవారికి తెలియదా?

o o o

నెల్లూరు మునిసిపల్టీ కంట్రాక్టరుగారు అబ్దుల్ ఆజీజ్ సాహెబ్ బహదూర్‌గారు, ఇంజనీరు దురానీసాహెబ్‌గారు—అగ్రోద్దు అనుగతి పట్టడానికి కారణ మేమంటారు.

o o o

జిల్లాబోర్డులోని గుడ్డిమెంబర్ల బేరీగాని తనంతో అనుకున్నట్టే డోర్లీపాళెం పంచాయతీబోర్డు వృత్తిపన్ను ఓటర్ల జాబితా 1862 మందిని తయారుచేసింది. శాయిదుగారి అస్పష్టం చివరకుతరక తదా? పెరగతిదో చూడాలే!

* * *

నెల్లూరు మున్సిపాల్టికి చారిచారి కంపెనీవారికి జరిగిన ఎలక్ట్రిక్కు అగ్రిమెంటంతటి తోపు భూయిష్టమైది, తెలివి తక్కువది ఇంకమనము చూడబోము. దీన్నివ్రాసింది తోమలూరు శేషరామయ్యగారని ప్రజలు, అశేషమంది కిరున్సిలర్లు అభిప్రాయపడుచుండిరిపుడు. కాపం పరికరం సంబంధించలేదని తేలింది. నిజార్థదాఖలాలంగోలు వెంకయ్యరంగయ్యగారు వ్రాశారనివుంది. అగ్రిమెంటులో చేర్చాల్సుపెట్టింది బీలు ఫెర్మిట్ కాబట్టి బాబూరుగారు, న్యాయవాది రుద్రమూర్తి మున్సిపాలిటీకి కాదన్నారు. మొత్తంమీద మంచి మూలు చేసుకున్నయ్యగారు, రంగస్వామి రెడ్డిగారు. ప్రతిసారిలాగా ఈ అగ్రిమెంటుమీదకు రియ్యరు మొత్తమ్మీద ఫైనల్ అగ్రిమెంటులో ఆక్షేపణకు రాని అంశాలు

నెల్లూరు వార్తలు

ప్రొహిబిషను పేటలో బంగారు పనిజేసే పాపయ్య అంగడిలో వున్న రిఎక్టింగు పోటోము ఏప్రెలు 24 వేది నెల్లూరు పోలీసువారు తీసుకొనిపోయిరి.

* * *

కాంగ్రెసు రిజిస్టరుకు కొనుగోలుచేసిన స్థలం క్రయం రు 1525 లకుగా 781 లు చెల్లించారట కొర్వ పని పూర్తిచేయుటకై కమిటివారు తంటాలు పడుచున్నారు. ఈ రిజిస్టరు విషయంలో కాంగ్రెసు కమిటివారు ఉమ్మగపురము మాదిరున్నారు వంటికతలపండా.

* * *

27 వేది టవున్ కాంగ్రెసు కమిటి ఎలెక్షన్ జరిగినది. అధ్యక్షులు వెన్నెలకంటి రాఘవయ్యగారు, కార్యదర్శులు కు. హనుమంతరావు, ము. గోపాలరావు గారలుకార్యకర్తకమిటి 12 మంది ఎన్నికలకుహాజరైన పాతలా సభ్యులు 11 మంది.

* * *

వెదవాడనుండి కాలిదడకొమాద పాటుపర్తి బ్రహ్మంగారు 25 వేది నెల్లూరు చేరిరి.

* * *

బోషుతాయను క్రైస్తవుడగు ఉపాధ్యాయుడు 25 వేదిన మద్రాసులో హిందూమతమును స్వీకరించెను.

* * *

నెల్లూరు జిల్లాబోర్డు మీటింగు ఈనెల 4 వ తేది నెల్లూరులో జరుగును.

* * *

సింహపురి నిప్పుపుల్లల ఫ్యాక్టరీ నెల్లూరు మున్సిపాలిటీలోనికి నెల్లూరుకు మైలుదూరంలో ఫ్యాక్టరి కట్టుటకు పొండేమక వేశాయి. దీనిలో భాగస్థులు, పి. టి. రాజ గోపాలాచారిగారు, వేలు మొదలియారుగారు, వరిమడుగు రోశయ్యగారు మరి కొందరు కుల్లూ.వంశములు.

ఎన్నికలు

విద్యాశ్రేష్ఠులు కలవారు గ్రామములబుద్ధ తమ విద్యాశ్రేష్ఠులను గురించిన పర్టిసిక్లేటము పొంది వాటితోపాటు తాము పోటర్లమని తెలుపుకొనుచు ఆర్జీ పంపవలెను. లేదా ఇంటలక్చ్యుయిలు మంజూరుచేసిన కలిక్టర్సిమక అధికారులవద్ద ఆర్జీ దాఖలు చేసుకొనవలెను.

* * *

కాంగ్రెసు ప్రచారకులు గ్రామములకు వెళ్లి ఎన్నిక పట్టీలలో అక్షరదోషముల పోటుల నందరిని చేర్పించవలసి యున్నది.

* * *

కాంగ్రెసు ప్రచారకులకు శిక్షణ ఏర్పాటుకై మేనెల శివ వారమున మద్రాసునందు రాయపేటలో నుండు కాంగ్రెసు భవనమున నొక పేపరిని పాఠశాలను సత్యమూర్తిగారు ప్రారంభింప నున్నారు. అనువారమంతా శిక్షణ యొసంగబడును. తెలుగు ఆరవము, ఉర్దూలుద్వారా విషయముల బోధింపబడును. భోజనమునివసం దివాణమునకును, తిరుగవ ఖర్చులకై యేర్పాటులు చేయబడును

తిరుపతి దేవస్థాన సూతన కమిషనరు

ఎ. రంగాచారి మదిలియారుగారు తిరుపతి [illegible]గా నియమింపబడిరి.

వార్తలు

[illegible] పాలూరు సంస్థానము దివానుగారగు వి. వి. టి. బాలాజీరావునాయుడు గారిని వేవిడి వద్ద కొందరు కొట్టియుండిరి. ఈ కొట్టినవారిని ప్రస్తుతము జమీందారుగారి సోదరుండగు చిన్న శేషుగారు ప్రోత్సహించిరని నాయుడుగారు శ్రీకాకుళము కోర్టులో కేసు విచారణయందు చెప్పిరి. కేసు [illegible] కొట్టివేయబడెను.

కనుమీద అక్రమముగా కేసు వేయబడెననియు, అందుకు పరువు నష్టముక్రింద వేయి రూపాయలకు శ్రీ చిన్న శేషుగారు పార్వతీపురము కోర్టులో దావా దాఖలుచేసిరి.

* * *

నాటివిద్యార్థులు గొప్ప నాయకులుగ తయారు చేయబడుటకు జర్మనీలో హిట్లరు గారిచే మూడు గొప్ప కళాశాలలు యేర్పాటు చేయబడినవి. ఒక కళాశాలలో ఆటలు, మన్ననుక్రీడావినోదములు గరుపబడును. మిగిన రెంటిలోను వేదాంత, రాజకీయ విషయములకు, జాతీయ భావములకు, సాంఘిక విషయములకు సంబంధించిన విద్య గరుపబడును.

* * *

గుడ్లూరు పంచాయితీ ఎన్నికలు 28 తేది జ. కి. సామి వెంకట సుబ్బానాయుడుగారు అధ్యక్షులుగను, మద్దాలి రంగయ్యగారు ఉపాధ్యక్షులుగను ఎన్నుకొనబడిరి.

* * *

భారత శాసనసభాధ్యక్షులగు సర్ అబ్దుర్ రహీంగారు గతనెల 29 తేది బొంబాయినుండి యూరోపునకు పయనమైరి.

* * *

జమ్మలమడుగు తాలూకా గుండ్లకుంట గ్రామమున చిన్న చెన్నమ్మ అను స్త్రీ తన భర్తను క్రిందపడవేసి, రొమ్ముపై కూర్చొని, చేతులతో గుద్దియు, మోచేతులచే డొక్కపై పొడిచియుండుటచే భర్త చనిపోయెనని విచారణ జరుగుచున్నది.

* * *

అసెంబ్లీ ఉపన్యాసములను నిరాటంకముగ అన్ని పత్రికలలోను ప్రచురింప వీలులేదని శాసింపు బిల్లును పై సమావేశమునందు కొనితెచ్చుటకు అనుమతి గోరుచు సత్యమూర్తిగారు నోటీసొసగిరి.

* * *

24 తేదిలో అంతమగు వారమున బొంబాయి నుండి విలాయతుకు, అమెరికాకు రు 64 38,898 లు విలువగల బంగారము ఎగుమతి అయ్యెను.

* * *

తిరువాన్కూరులో వంగవర్ణం మునిసిపాలిటీలో 7 సం॥ నుండి కల్లంగళ్లు వున్నవి. మునిసిపాలిటీవారు యీ కల్లంగళ్లను ఎత్తివేసిరి. మరి కొన్నిచోట్లకూడ ఎత్తివేయబడునని తెలియుచున్నది.

* * *

హిందువులును, హరిజనములును కలసి సేవించుటకు దేవాలయము నొకదానిని డాల్టన్‌గంజిలో మాలవ్యాగారు గతనెల 25 తేదిన ప్రారంభించిరి. పూర్వాచార పరాయణులగు పండితులనేకులు కూడ వచ్చియుండిరి.

* * *

హిందూ స్త్రీలకు ఆస్తిపై హక్కుండవలెనని గోరుచు డాక్టరు జి. వి. దేశముఖుగారు భారత శాసనసభలో చిత్తుచట్టము నుపపాదించిరి.

* * *

క్రొత్త వైస్రాయిగారు ఢిల్లీ జిల్లా గ్రామములలోని పశువుల అభివృద్ధి నిమిత్తమై రెండు మంచి ఆబోతులను తమ స్వంత ఖర్చుమీద తెప్పించి రైతుల వుపయోగముకొరకై సమర్పించిరి. వీరి ఖర్చుమీదనే యివి గ్రామములకు మోటారు లారీమీద పంపబడుటకు ఏర్పాటుచేసిరి. మరొక ఆబోతును ఢిల్లీలోని గోరక్షణ శాఖకు దానము చేయదలచియున్నారు.

* * *

కాళహస్తి తాలూకా పిల్లమేడు గ్రామంలో గతనెల 16 తేదినుండి 18 తేదివరకు శ్రీ సీతారామస్వామివారికి నూతన ప్రతిష్ఠకుంభాభిషేకం పంగూరు ఎస్టేటు జమీందార్లవల్ల అతి వైభవంగా జరుపబడినది. సదరు ఎస్టేటు జమీందారుగారి పుత్రులగు కోలా శ్రీనివాసులు శెట్టిగారిచే శ్రీ కోదండరాములవారి దేవాలయమును జీర్ణోద్ధారణ చేయబడి తే 17 ది కుంభాభిషేకమున్నూ, నవగ్రహదానాలు, అన్నప్రదానము జరుపబడినది.

* * *

ఒకయువతి ధోవతి, చొక్కా, తలగుడ్డ ధరించి పురుషవేషమున ప్లాటు ఫారముమీద నుండగా రైల్వే ఉద్యోగులచే పట్టుపడెను. భర్త గృహమునుండి వేరొక యువకునితో లేచి వచ్చెను.

* * *

రాజకీయ నిర్బంధితులు కారాగృహమునందున్నంత కాలము వారిచేత ముందు జీవితమునకు ఉపయోగపడే పనులను చేయించి అలాంటి వృత్తులలో శిక్షణయు యివ్వాలని సంయుక్తరాష్ట్ర రాజకీయ నిర్బంధితుల సహాయ సంఘమువారు సూచించారు.

తిరుపతి దేవస్థాన కమిటీ: నారాయణవరం తాలూకా రైతుల అసమ్మతి.

గతనెల 26 తేదిన నారాయణవరం తాలూకా జమీన్ రైతులు సమావేశమై దిగువ తీర్మానములు గావించిరి.

(1) తిరుపతి దేవస్థాన కమిటీకి నిర్ణయింపబడిన వారెంత మాత్రము, విశ్వాసపాత్రులు కారనియు దేశీయ రాజకీయ పక్షములలోని కక్షిప్రతికక్షులకు చేరినవారనియు, వారివలన యేలాటి ధర్మపరిపాలనము జరుగజాలదనియు, వారికట్టి శక్తి సామర్థ్యము లేదనియు,

(2) మదరాసు గవర్నరుగారు వెంటనే జోక్యము పడి యీ కమిటీని నిలుపుదలచేసి వారికి బదులుగ రిజిస్టర్డు భక్తులనుండియు, దేవోద్ధారకులైన మహాజనుల నుండియు కమిటీ సభ్యులను నిర్ణయించవలసినట్లు మంత్రులకు సలహా యివ్వవలయుననియు తీర్మానములు గావించబడెను.

గత సంవత్సరం రష్యాలో 3600 మందికి విమానములు నడపుటయందు శిక్షణ యొసగబడెను. యీ సంవత్సరము 8000 మందికి శిక్షణ యొసంగుటకు యేర్పాటు చేయబడెను.

* * *

ప్రస్తుతము బోర్డింగు గ్రాంటు పొందుచున్న హరిజన పాఠశాలలకు ఇకముందు 10 నెలలకు మాత్రమే బోర్డింగు గ్రాంటు మంజూరు చేయవలెనని ప్రభుత్వమువారు ఉత్తర్వుచేసిరి.

* * *

తిరువాన్కూరులో హరిజన సంఘమువారు గావించు ప్రచారముపై నిషేధము తొలగింపబడెను.

9—5—36 మొదలు తెలుగులో మాట్లాడేఫిలిం:- ద్రౌపతి మానసంరక్షణము

బళ్ళారి రాఘవాచార్యులు- దైతా గోపాలం- పారుపల్లి సుబ్బారావు- వి. వి. సుబ్బారావు- మిస్. కమల (సురభి)

యీ ఫిలిం అత్యద్భుతముగా ఉండునని వేరే వ్రాయనక్కరలేదు.

ది న్యూ టాకీ పిక్చర్ ప్యాలెస్, నెల్లూరు.

క్రొత్తహాలులో

6-30 దినమునకు రెండాటలు 9-30

సాగర మూవిటోన్ వారి అత్యద్భుత ఫిలిం రాజము.

రజిత ప్రభువు SILVER KING

భయంకర పోరాటములు! కన్నులు మిరుమిట్లు గొల్పు వనములు!!

అమర గానములు! వింతయైన నృత్యములు!!

మీరు యిదివరకు కాలమహిమ చూచియుంటిరి. యీ ఫిలింను చూడుడు. మిమ్ములను రంజింప జేయుటకు [illegible] మరల వచ్చియున్నది.

నటీనటులు.

మిస్. సబితా, మోతిలాల్, యాకూబు, కమల,

[illegible]etor, The New Talkies.

శ్రీయుత జాషువా కవిగారి
స్వప్నకథ - ఔచిత్యవిచారము

శ్రీయుత తుమ్మల సీతారామమూర్తిగారి విమర్శనము - తదౌచిత్యము.

పోలవరపు రామబ్రహ్మంగారు.

(గతసంచిక తరువాయి)

(24) పురాతనమగు తనచరిత్ర స్మరించుచు ముసలమ్మ కన్నీళ్లు పెట్టుకొన్నదట- ఇప్పటికిని మానవసమాజమునకు దుఃఖమునుగాని ఆనందమును గాని వృద్ధులు వ్యక్తీకరింపుటలేదా. వృద్ధులపట్ల చౌదరిగారి కేలనో దామికమైన యూసడింపు ఆ గౌరవము కన్పించుచున్నది. వృద్ధులకు ప్రపంచ మునస్థానమే లేదని చౌదరిగారి మతమని తోచెడిని. నూరేండ్ల వృద్ధు తన చినవాటి కష్టసుఖములు దలపోసి చింతించుటలేదా, ఆనందించుటలేదా? నూరేండ్లనాటి సంఘటనలు ముసలివానిని కంపింపచేయుటలేదా? అట్లే ముసలమ్మగారు తనచరిత్ర స్మరించుచు కన్నీళ్లు పెట్టుకొనుటలో ఆశ్చర్యమేమి, అనౌచిత్యమేమి?

(25) ఆమె చెప్పబోవు కథ యేనాడు జరిగినటుల పేర్కొనలేదు. ఆమె యనాది సంస్థిత. సృష్ట్యారంభము నాటికి "నా వయస్సింతలో చంద్రమండలము వయసు నిండుచుండగ సరిపోవు" ననుటలో నవ్వ చంద్రునికంటె కొంచెము చిన్నదనియు స్పష్టముగావచ్చును. చంద్రమండలము సృష్ట్యాదిగాదా? సముద్రమథనము త్రేతాద్వాపర సంధిలో జరిగినదని చౌదరిగారు రొప్పుకొనుచున్న ప్పుడు రెడ్డిపాసులుకూడ కలయుగాలోలు నని సంశయించుచున్నారు. రెడ్డిమునకు రాట్ శబ్దభవము గదా. కావున నిప్పటి రెడ్డికులము గాకపోయినను నట్టిదగు నొక కులము ఆమె పేర్కొనియుండవచ్చును.

(26) "ఆకాశరామ నీళ్లాడినయప్పుడెల్ల బుడుత చుక్కలకును బుడుకుపోసి" ఇక్కడ నుగాగ సముచ్చయము లేక సముచ్చయము. ఏది యైనను నిరర్థకము. "ఆకాశరామ నీళ్లాడ జుక్కదళాల బుడుత చుక్కల కెల్ల బుడుకు పోసి" యనుట మేలు లేక "బుడుత చుక్కలకు దా బుడుకు పోసి" అనవచ్చును.

(27) ఉదుపతి పుట్టంబు లుదికిపెట్టి-అతని బట్టల నామె యుదుకుట యేమి. చాకలి లేదా యని పెద్దప్రశ్న—

సామాన్యముగ నెంత భాగ్యవంతులైనను, నౌకరు లెందరున్నను, బిడ్డలకు దల్లిగాని యవ్వలుగాని స్వయముగా బోషించుట తటస్థించును. చంద్రుడు, గ్రహణమను నపాయమునుండి బ్రతికినందులకు సంతసించి ముదుసలి యతని వలువలను తానే స్వయముగ పరిశుభ్రపరచెననుట దోష మెంతమాత్రము లేదు—

(28) "అమవసకుగూడ గన్నమూయను కుమారా! ఆనాడుగూడ చంద్రుడుండునా?" "అను చున్నారు చౌదరిగారు. అమవసనాడు వాడ చంద్రుడుండునా! చూచుటయేలేకపోవుటయు మనవాండ్లకుగాని చంద్రమండల నివాసినియగు నామెకేమి. అమవసనాడు చంద్రుడు మనకనుల కగుపడని కారణమున చంద్రమండలము నశించెనని తీర్మానించుట విమర్శనాపాటవ ప్రమాదకరము కాదా? మరియు కట్టపోట్ల వనకేయవాక్యము ఉపయోగించిన హోటుల

విశిష్టార్థముకే నైకొనవలయును కాని ప్రతిపదార్థముగైకొనుట సమంజసము కాదు. "తమకుకు గూడ గన్నమూయను కుమారా" అనుటలో నవ్వయొల్లప్పుడును జాగ్రతయు శ్రద్ధయుంగలిగి చరించునని భావము తెల్లము—

"కవులు వర్ణించు జింకనుగాను కేను" కవులు తన్ను జింకగా వర్ణింతురని యామెకెట్లు తెలియునని సంశయ మేల. "వైనికశక్తుల్ గల వృద్ధురాలికిగి దెలియక పోవునేమి?

(29) "క్షణక్షణకర్కశ తైలయంత్రము—తైలము, అన్నప్పుడు కర్కశత యెట్లుకచ్చెను- ఇత్యాదిభావములను అగమ్యగోచరమగు రచనయని చౌదరిగారు త్రోసివేయుచున్నారు. తైలయంత్రమనగా తైలమును తీయు యంత్రమని అర్థముగాని తైలము గల యంత్రమని కాదు. యంత్రమెప్పటికిని కర్కశమే. కావున్నది తైలమెట్లు తీయగలదు? ఎవ్వాని బలంబు బిండదు' అనుటలోనే యంత్రము తైలము తీయునని యను నర్థము ప్రస్ఫుటముగుచుండగా చౌదరిగారి కీపకీలార్థములు - అగమ్యగోచరములగు భావములు ఎట్లు స్ఫురించెనోగదా?

క్షణక్షణ తైలయంత్రము= ప్రతిక్షణము అను తైల యంత్రము- ఇది చౌదరిగారి వ్యాఖ్యానము. ఉపమానము బహువచనము- ఉపమేయము ఏకవచనము! భేష్ బాగున్నది.

"క్షణక్షణ కర్కశకాల యంత్రము" అని యుండవలయునని చౌదరిగారి సవరణ. క్షణక్షణము కాలమే కదా? అప్పుడు కాలము అను శబ్దము నిరర్థకమును బునరుక్తియు నగును. క్షణక్షణ కర్కశకాల యంత్ర మెవ్వాని బలంబు బిండదు అన చౌదరిగారి యర్థమేమి? "కాల యంత్రము ప్రతిక్షణము నెవ్వాని బలంబు బిండదు" అనియా? అప్పుడు క్షణక్షణ శబ్దమునకు సమాసమునందు తావులేదు. "కర్కశకాల యంత్రము క్షణక్షణము నెవ్వాని బలంబు బిండదు" అని యుండవలయు. కావున నీసవరణ సరియైనది కాదు. తైల ముపమానమును, బలం బుపమేయము నగుట తైలయంత్రమను సమాసమే యుచితము గను సార్థకముగను నున్నది.

ముగింపు.

చౌదరిగారి తలపులు అద్భుత రహితములై యున్నవి. ప్రజామిత్ర సంక్రాంతి సంచికలో తరువాత 2-2-36 తేది సంచికయందును ఎన్నో బ్రాపుచేసి జాషువా కవితపై కసిదీర దుమ్మెత్తిపోసినారు. అన్నిటికిని సమాధాన మీయవలసిన యగత్య మంతగలేదు- నిష్పక్షపాత బుద్ధితో జూచిన జాషువా కవిత్వమున వాసింపదగిన భావములు ఉండోప తండములు- కల్పనాచాతుర్యము, మధురపద జాలము, సుందరరచన, శ్లేషోపమాన భావము- సరళత్వము, సౌందర్యము,

లలో జాషువావంటి కవులు కలుగుటచే ఆంధ్రసరస్వతి కీరమున నవోదయ కాశ్యము లభింపచుండ ఆంధ్రులు గర్వింపవలయునేకాని, గేలి సేయుట, నిరర్థకదూషణముల నెమ్మడి వాడిగాదు.

పై సమాధానమును పూర్తిసేయు ప్రయత్నమునందుండగనే "ప్రజామిత్ర" 23-2-36 తేది సంచికలో చిరుమామిళ్ల శివరామకృష్ణప్రసాద్ గారి "స్వప్నకథ ఔచిత్య విచార పునర్విమర్శ" యను వ్యాసమును చూచుట తటస్థించినది. వారి వ్యాసమున నుల్లేఖింపబడిన శ్రీ తిరుపతి వేంకటేశ కవివరుల యీ క్రింది వాక్యములనే పునరుక్తి దోసమని తలపక స్వీకరించుచున్నాను.

"ఆచింతు లైనవారలకు యీ దోష నిర్ణయం గ్రహించి లాలించినారు. కొందరనితలంచి లేదని నింద సేయువారంచు రచింపవలసిమె యుండెదేదొ దనియుంప... బ్రహ్మదేవుడు మీ ఈ వాదోపవాదముల ఫలితముగ జాషువా కవిత ఆంధ్రదేశమున దశదిశల వ్యాపించి ఇంకను అధిక గౌరవము యశస్సు నొందుచుండుగాక యని కాంక్షించుచున్నాను.

భాషెట్టు ల్యాండు ఆక్టు.

1934-వ సం॥ వరకు అన్ని సవరణలున్నూ ఇనాముల బిల్లున్నూ చేర్చి, అన్ని వివరణములున్నూ, యీ ఆక్టుక్రింద వ్యవహారములను లిమిటేషన్లు తెలియగల పెద్దావళ్లతోటిన్నీ తెలుగున వ్రాయబడి పక్కాని వైండు చేయబడినది. అడ్వాన్సుతో సామ్యపంపువారికి పోస్టేజి సహా రు. 1—6—0 లు V. P. గా పంపగోరువారు రు 0-8-0 లు పోష్టు టిక్కట్లు అడ్వాన్సు పంపవలెను.

మేనేజరు:—

తెలుగు లా జర్నల్ ఆఫీసు.

To join as subscribers
for 'Sunday Times'
'Ananda Vikatan'
Please apply to—
M. A. RAJAGOPAL RAO,
Trunk Road, Nellore.

నకలు మందును చూచి మోసపోకుడు.
40 సం॥లుగా ప్రఖ్యాతి జెందినది. కేవలము బాధసాధని.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.



తలనొప్పుల మాన్పును, వాయుపోటులను తాపును పార్శ్వపు, నొప్పుల బారదోలును, పోట్ల పోగొట్టును, బెణుకుల భేదించును, వాపుల రూపుమాపును. దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజనము డిపో,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.

సరస్వతి ఆర్టిస్టు వర్కు,
మైలాపూరు - మద్రాసు.



యీ కంపెనియందు చేయబడు కాంక్రీటు స్తంభములు చాల ప్రశస్తమైనవి. నెల్లూరులో శ్రీయుత బి. రామస్వామయ్యగారు (అడ్వొకేటు) మరియు అనేకమందికి సప్లయిచేసి యున్నాము. యీ స్తంభములు లండన్ స్టీల్ నెటల్ తో తయారుచేయబడినవి. మద్రాసు ఇంజనీరింగు కాలేజివారి Weight సర్టిఫికేటు పొందినది ఇంతకు పూర్వము మౌంటురోడ్డు స్టేబిల్ కంపెనీలో చేయబడుచుండెను. 8 అడుగుల ఎత్తుగల స్తంభమునెల రు 10-8-0 ఇంతకు ఎక్కువ, తక్కువ స్తంభములకు ధరలువేరు. పలువిధములైన స్తంభములు, విగ్రహములు, బొమ్మలు, వృక్షములు, పూలకుండీలు, పూలతొట్లు మొదలగునవి తయారుచేయబడును. అనేక బంగారు, వెండి పతకములను పొందియున్నాము. నెల్లూరులో జరిగిన యున్నదియును. ఒకనెల మాత్రము నెల్లూరులో వుండెదము.

నెల్లూరు ఏజంటు:-యస్. పి. ముత్తుకిల్లె ప్రొప్రయిటరు
వాచ్ మేకర్,
సంతపేట నెల్లూరు.

వెంకటగిరి టవునులో

కట్టెలమ్ముకొనువారి అశాంతి.

వెంకటగిరిటవున్ అన్నిటవున్ల వంటిదికాదు. ఇక్కడ ఇతర వృత్తులు లాభ్యముగాలేవు. పూర్వపు జమీందార్లు లేకవస్త్రములు నాదరించు దినములలో "వెంకటగిరి జరీవస్త్రము"లన్న విలువుండె. నేడు ఆదరించేవారే లేరు.

ఇక్కడుండువారిలో హెచ్చుమంది యెస్టేటు ఉద్యోగములవల్ల జీవింతురు వారి నాశ్రయించుకొని కొందరు జీవింతురు. ఇక్కడ స్వతంత్ర వృత్తియేదైనా ఉన్నదాయని విచారించిన అరణ్యములకు వెళ్లి కట్టెలు తెచ్చుకొని జీవించుటయే స్వతంత్రవృత్తి. వెనుకటి ప్రభువులు అందువల్లనే కట్టెలమ్ముకొని జీవించువారికి పన్నులేమియు విధించలేదు. ఆకారణమున వందలాది పేద ప్రజలు ఒక యెద్దుతోగాని, ఆవుతోగాని పోలు కొనిపోయి 10 మైళ్ళనుండి కొండలు, అడవుల యందు యెండుకట్టెలు గొట్టి ఆవులపైవేసి తెచ్చి అమ్ముకొని జీవించుచుండిరి. ఒకమనిషి, ఒకయెద్దు దినమంత పాటుబడిన ఒక కపాడెము కట్టెలు తెత్తురు. వాటిక్రయం 0-6-0 లు. యిది పేదవాని జీవితము. లేటు మహారాజాగారును యీ వృత్తుల వారిని ఆదరములో చూచుచుండిరి వారు 1916 సంలో మరణించిరి. వారు మరణించిన వెంటనే దివాను బాలాజీరావు నాయుడుగారి హయాములో ఫారెస్టుఆక్టు అమలుపరచవలయునని ఒక ప్రయత్నము రాగా అప్పుడు నేటిలోకవృత్తమైన కని కుమారరాజా సాహెబ్‌గా రడ్డుపడి వాటి కాల్లోమార్చిరి. తరుగా నేడు పేదవారల బొబ్బలు రాయుపడినది. యెన్ని ఆదాయాలు తీసినా దుర్వ్యయాలు భర్తీపడలేదు కాబోలు! పేదవారలు చిరకాలముగా అనుభవించుచున్న కట్టెలమ్ముకొని జీవించువారిపై కూడా పన్ను విధించుటకు వెంకటగిరి పార్లమెంటులో తీర్మా నించిరి. వెంటనే హుకుములు చేయబడెను. నెల రోజులుగా అక్కడక్కడ కెలకేయుచున్న ఉత్తరువులు నేడు కఠినముగా అమలు జరుపబడుచున్నవి. దినమొక కపాడెము కట్టెలు తెచ్చుకొను వాడు నెలకి రు 4 లు చెల్లించవలెనని ఉత్తరువు చేసిరి. దీనితో పేదలు కూలిపోయిరి. రేయి ఒక రద్దుకోవడ్డ తిక్కసహాయ డబ్బుకట్టలేక విలపించుచున్నారు. వెంకటగిరిలో కట్టెలు కరవైవి. ఈ కట్టెలమ్ముకొనువారలలో అశాంతి ప్రబలినది. మార్చి 17 తేది నాడు కట్టెలుతెచ్చుకొను వారందరు వారివారి పశువులతో నగరియందరకు వచ్చి లేటు మహారాజాగారి శిలావిగ్రహము చుట్టు తిరిగి లబలబ మొత్తుకొని తమ పశువుల పూరిమి దరుతోలి తమ అసమ్మతిని వెల్లడించిరి.

వెంకటగిరిలోను, పల్లెలలోను ఈవింత ఉత్తరువును అందరు గర్హిస్తున్నారు. కట్టెలధర జాస్తి ఆయిపోయినది ఈ కధావిధానమంతా సెకండు ప్రిన్సుగారి చేతులమైననే జరుగుచున్నట్లున్నది. కుమారరాజా సాహెబుగారి కీవృత్తాంతము కంటబడినచో విశ్వాసంతో జమీన్‌రైతునకు ఈ వర్తమాన మంపుచున్నాము.

—ఒక పేదవాడు.

నాటివిద్యార్థులు గొప్పనాయకులుగ తయారు చేయబడుటకు జర్మనీలో హిట్లరు — రచే మూడు గొప్ప కాలేజీలు యేర్పాటు చేయబడినవి. ఒక కళాశాలలో ఆటలు, మున్నగు క్రీడావినోదములు గరుపబడును. మిగిలిన రెంటిలోను వేదాంత, రాజకీయ విషయములు, [illegible] బోధను లకు, సాంఘిక విషయ[illegible] గరుపబడును.

వెంకటగిరి కథలు.

ఒక విలేఖరి.

తాలూకా ఆఫీసు మల్లాంరిలో, తహసీలుదారుని నగరు పెల్లిగ్రాడిలో బాగానే ఉంది పరిపాలనావిధానం.

♦ ♦ ♦

కొలిశెట్లిపాటు రు 100 లు, అర్జంపాటివారు రు 100 లు కొట్టప్పకొండ ముడుపులు చెల్లించారట.

♦ ♦ ♦

బొబ్బిలినుండి యిప్పటికి ముగ్గురు వి. సి. ఎస్. ఆఫీసర్లు దిగుమతి అయినారు. వారిలో కోటగిరి వెంకట్రావుగారిని హుజూరు సేటకు, కోటగిరి రంగారావుగారిని దివాన్ పేష్కారీకును, మరొకర్ని అన్నిటి ఫిర్కాకు వేశారట. వీరికి అక్కడ ఉద్యోగాలు దొరక్క గాదట ఇక్కడ లంచాలు తీసుకొనే అధికార్ల కనిపెట్టడానికట నియమించి ది.

♦ ♦ ♦

దివాన్ పేష్కారు రామస్వామయ్యగారిని డిట్టం ఆఫీసరుగా వేసి, రివిన్యూ ఆఫీసరుగారినే పేష్కారుగా వేస్తారంటున్నారు. కాని తమ వంటి పాతవారంతా ఉండగా కొత్తవారికి చాన్సు యివ్వరని యిష్టపడలేదు రామన్న గారి కంటున్నారు.

♦ ♦ ♦

మొన్నటి సర్దుబాటుల్లో ఉద్యోగం ఊడదీసిన వేలూరు కుమారస్వామి మొదలిగారిని తిరుగా బల్లాలు [illegible]గా వేశారట. ఇదెన్నో పర్యాయమో మొదలారిగారికి? రకమందేమన్ మం చిదిగా ఉంటే చాలు.

♦ ♦ ♦

వెంకటగిరి ఎస్టేటులో ఏ యధికారికే యేపని యున్నదని ఎవరికి తెలియదు. వెంకటగిరి తాలూకా ఆఫీసు గుమాస్తా కాళప్పను రివిన్యూ ఆఫీసరు సస్పెండుజేసి కాపి దివాన్‌కు పంపాడట. దీన్ని బట్టి దివానధికారాలేమిటో తెలుసుకోండి.

♦ ♦ ♦

కాళప్పను సస్పెండు చేయమన్నది అన్‌రా రద్‌హాకాములో ఉండే దొరవారట. ఈలాంటి పద్యపయోల్లో నైనా వారు ఉద్యోగం బుచ్చుకోవడం సంతోషమే!

♦ ♦ ♦

యిటు ప్రజలకుగాని, అటు ఎస్టేటుకుగాని రేమేలుచేయుడానికి అధికారంలేని యీ దివానుగిరి కంటే లక్షణంగా రిజిగ్నేషన్ బెట్టి "మదియన్న ప్రతుకవచ్చు మహిలోసుమతీ!" మేలుగదాయని మా యభిప్రాయం.

♦ ♦ ♦

కోట తహసీలుదారుగా లేటు బక్షీషుపొందు కోటగిరి సూర్యనారాయణరావు బి. ఎ. గారి కిద్వారా తూర్పు పడమర ఎరుగని ఈ పూర్వాల పిల్లలేమి పాలిస్తారయ్యా! ఇట్టి పరిపాలనకు ఇట్టి అనుభవ పరులే కావాలె కాబోలు!

♦ ♦ ♦

హుజూర్ ఆఫీసులో నాన్ బ్రాహ్మిన్ ఫీలింగు కల్పించినందుకు ఫలితంగా రాజగోపాలురావుగారంటి మహావిద్వాంసులకు హెడ్ అకౌంటెంటు పని దొరికింది. చదువుకున్న వారెవరైనా వారిపని చిత్తగిస్తారా?

వెంకటగిరి ప్రాంతనంలో

"బోనస్సు" అనే కొత్త సిస్సు.

వెంకటగిరి తాలూకాలో ఇదివరకు కంచెల పుల్లారి మొత్తంమీద రు 1 కి 0-1-6 లు యిజారా కంటాక్స్ అని ఒక అక్రమసిస్సు వసూలుచేయుచుండిరి.

నాయుడుపేటకు సమీపమునందు కామూరు అను గ్రామములో యిజారుకంటాక్సుకు బదులు "బోనస్సు" అను ఒక విధమైన అక్రమసిస్సు వసూలు అగుచున్నట్టు కనుపడుచున్నది దీని కొక నిదర్శనం:—

సన్ 1840 ఫసలీ కంచెమొత్తముకు 31-12-30 తేదిన కొండూరు వెంకట్రాజు, దొమ్మరాజు పొట్టిరాజు అను వారలకిచ్చిన రశీదులో—

కంచెమొత్తం అసలు	రు.	292—6—5
సెస్సులు ...	"	25—2—1
బోనస్సు ...	"	17—4—6
కల్లు	రు.	334—13—0

అని యున్నది. దీనినిబట్టి ఎన్నివిధాల అక్రమ సెస్సులు వసూలు చేయుచుండినదియు తెలియుచున్నది. యీ అక్రమ విధానముల నిలబెట్టుకొనుటకే జమీందార్లు శాసనసభల దూరుచున్నది. యీలాంటి ఘోరముల తొలగించు కొనవలెనన్న జమీన్ దారులను శాసనసభల కంపకుండుటయే!

—పౌరుడు.

వచ్చినవి. హైకోర్టు మారితిమ్ముంజే అప్పీలుజేసి స్టే కోరుతారను కొంటున్నారు.

♦ ♦ ♦

ఇన్నాళ్లు వెంకటగిరిలో తిండికి తింటాలుపడి సంపాదించుకుంటే కట్టెలకు కరవులేకుండెది నేడు కట్టెలకుగూడ కరువు సంప్రాప్తమైంది ఆనాదినుండి అరణ్యాలలు వగైరా పేదలు తెచ్చుకొనే కట్టెలపై శిస్తు నిర్ణయించబడ్డది. ఎస్టేటు వారే కట్టెలదొడ్డి పెట్టిస్తారని వదంతి. వెంకటగిరి పేదల సానుభూతికూడ దీన్తో పోయిందన్న మాట. ఈలాటి లాగుడుపడే స్వల్పాదాయాల కాశించేదానికంటే అనవసర ఖర్చులు తగ్గించుకోవడం క్షేమప్రదం. ఎవరికి వలసాల లెక్కించేది?

తిరువ తాలూకా జ॥రైl సంఘ కార్య నిర్వాహక సమావేశము.

(స్వకీయ విలేఖరి.)

20 తేది మధ్యాహ్నము చల్లపల్లి లోకల్‌ఫండు ఆఫీసులో సమావేశమై క్రింది తీర్మానములు అంగీకరించిరి.

(1) భూస్వాములు కోరిన ఎస్టేటులాండాక్టు సవరణ అంగీకరించిన యెడల రైతులు భరించరాని కష్టములకు గురియగుదురనియు, రైతులకడ్డనుండి పన్నులను వసూలుచేయుటలో నీతి నియమములకు బద్ధములుగాని రీతిని ప్రవర్తించుట కలవడిన భూస్వాములు యింకను నిరంకుశముగ వర్తించుటకవకాశముండుననియు, కాన యెట్టి సవరణయు లేక యధాప్రకారముగా వుంచుట ప్రజాభిప్రాయమని యీ సంఘమువారి అభిప్రాయము.

(2) మే నెల 1 వ తేదినుండి సంచార కార్యక్రమము ఖచితముగ యేర్పాటుచేయుటకు కార్యదర్శులను కోరడమైనది.

కూష్మాండ లేహ్యము.

ఇయ్యది, ఎండాకాలమున కలుగు అత్యుష్ణ వ్యాధులరానీయక, శరీర దుర్గంధమును శాంతి పరచి, అత్యుష్ణముచే, చేతులు, కాళ్లు, కండ్లు మంటలు, సర్వశరీరతాపము శరీరము కుసించుట, ముక్కు, నోరు, గుహ్యభాగములనుండి రక్తస్రావమును కల్గించు, రక్త పిత్త వ్యాధిని కాసరోగమును, ఆరంభ క్షయరోగములను దునుమాడి శరీరమునకు సమశీతోష్ణము నొసగి సప్త ధాతువృద్ధిని గల్గించు ఉత్తమౌషధము.

పాలామిశ్రి, సఫేద్‌మిశ్రి, కశావరి, మున్నగు ప్రకృతి హితమైన రసాయన ద్రవ్య సమ్మిళితము.

1/4 పౌను రు 0-12-0 1 పౌను రు 3-0-0.

చందనాదితైలము (శైత్యరత్నాకరి) 4 ఔన్సులు రు 1—8—0 లు.

దొరకువారు:— మేనేజరు యం. క్రిష్ణయ్య, ఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్, భారతాయుర్వేద ఫార్మసి, నవాబుపేట, నెల్లూరు.

YOUR FUTURE IS SAFE
WITH THE

National Indian Life Insurance. Co. Ltd.

Managing Agents :-
MARTIN & CO.

Head Office,
CALCUTTA.

Chairman
SRI RAJENDRANATH MOOKERJEE, K.C.I.E., K.C.V.O.

The National Indian is a Progressive and Sound Life Office with Moderates and special non-forfeiture provisions.

Economic and Expert Management,
STRONG DIRECTORATE.

Agency applications are invited from influential gentlemen residing in unrepresented areas.

Apply to:—

T. V. RAGHAVIAH,
Secretary, (Madras Branch)
P. B. 150, MADRAS.

OR

Sub-Office,
Besant Road, BEZWADA.

—OR—

[illegible]

ఇండ్లు కట్టడము: కంకర వేయుట.

శ్రీ వి. రత్నంగారు.

కొంతమంది నల్లమట్టిపై ఇల్లుకట్టదలచిన్న గుణా గ్రములో కొంత ఇసుక వేసి దానిపై కంకర వేసి గోడ కట్టుచున్నారు. ఇట్లు ఇసుకతో నుంచిన నల్ల గుణాగ్రములు ఎంతవరకు వారికి లాభము. వేరా వారి తోటి మనస్తాపము అట్లుకేసిరి. అట్టి వారము లేకుండిన్న యున్నది కాని ఇది మంచిదిగాదు. ఏలాగన అట్టి గుణాగ్ర నలకరట్టి అయితే సన్న ఇసుకమలోపి గోడమట్టిన, ఆగోడ బాగ వున ఇసుక దిగవును బంకమట్టిలో కూరుకొని, బాగు అడిగినగాని నీటిలోను బంకమట్టిపై కంకర వేసి గోడ ట్టుటే యుక్తము. ఇసుక ఎండాకాలమున నల్లమట్టిలోనుండు కొంచెం... ఆయిపోవును. అందుచేత గుణాగ్రనలు పోయలిగి ఇటిగోడలు పగులును.

కంకర వేయుటలో కొంతమంది కంకరను అడుగ కట్టి బొంతరాయి గుళకను గుణాగ్రములో వేసి దానిపై సున్నముమట్టి నీళ్లతో వెదజల్లు చేయుదురు. వారి అభిప్రాయము మేమన బయట కంకరనున్న మును ఒక ప్లాట్ ఫారముమీద కలిపి గుణాగ్రములో వేసి ప్లాట్ ఫారముమీద కొంత నీరు బయటకు పోవునని అట్లుచేయుదురు. [illegible] ... గుణాగ్రములో వేసి ... ప్లాట్ ఫారము మీద కలిపి గుణాగ్రములో వేసి ... [illegible] ... ప్లాట్ ఫారముమీద కలిపి గుణాగ్రములో వేసి దిమ్మిసచేసిన దానిలో నీళ్లు ఇసుక అట్టే గుంట లోయుండును. అనగా ఆ కంకరలో సందులు లేక ఒక్కటి బండగా యున్నదన్నమాట.

కంకరలో ఆ వెరగములున్నవి. కొందరు ఇటుక ముక్కలను వాడుదురు. ఇది చాలా మెత్తువు గాన మంచిదిగాదు. కొందరు సున్నపు కప్పిని వాడుదురు. ఇది చిన్నచిన్న గుండ్లుగ నుండుటవల్ల పట్టుదనము లేక యుండును. పైగా అప్పుడ ప్పుడు విరుగుట గుణము దీనియందు గలదు. కాన ఇది మంచిది గాదు. బొంతరాయి గుళకను చిన్న చిన్నవిగా పగులగొట్టి కడిగి వాడవచ్చును. తీరు కంటె తెల్లరాయి గుళక శ్రేష్టము. అయితే ఖరీదు అధికము.

ఇటుకరాయి గుళకలోగాని, బొంతరాయి గుళకలోగాని, తెల్లరాయి గుళకలోగాని, 1 గుళక 3 సున్నము లెఖ్ఖన వేసి కలపవలెను. నీరు అధిక ముగావేసి కలిపిన, సున్నమువారి సున్నమువిధి, గుళకవారి గుళకది అవును. వేరా నీటిని చాలా తక్కువగా వేసి కలిపిన సున్నము ముద్దలుముద్ద లుగ యొకేచోట యుండును. గుళక మరియొకచోట యుండును. కంకర 9 అంగుళముల ఎత్తుకు మించకుండా వేసి దిమ్మిస చేయవలెను. ... వేసిన తర్వాత ఒక వారము రోజులు ఆరనిచ్చిన మంచిది. కంటనే కంకరమీద గోడకట్టిన గోడలో పగుళ్లు కలుగును. ఏలయన క్రింద కంకర నిధానముగ గట్టిపడుచుండును. 100 కుంట్ల ఆగు గుళక కంకరవేయుటకు రు 1—8—0లు ఇ... వచ్చును.

కావలిలో రాధాకృష్ణ నాటకము

ఈ నాటకమును గత నెల 14 తేది మంగళ వారము కావలి చిత్రరంజన హాలులో మద్రాసు ఆంధ్ర కళామహాసభవారు ప్రదర్శించిరి. కృష్ణ యా వేషధారియగు రంగయ్యగారు వర్ణనాతీతని పించారు ఒక మేస్త్రిగా— రాధ:—యీ పాత్ర ధారియగు వి. రాజారావు రావుగారు మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి బాల్లన ఆనర్సు విద్యార్థి. వీరు మద్రాసులో, శకుంతల, రాధాకృష్ణ, ద్రౌపతి మున్నగు నాటకములందు ప్రఖ్యాతిగడించి బంగా రుపతకములందిన యువకులు. వీరినటనా సౌభాగ్య మును, వృతమధుర గానము ప్రాణసాధనము ఆడియున్నవు ఆనందాబ్ధి తోలవాడించిరి. కావలి పౌరులు వీరు ఆనందముగు బంగారు పతకముల తో వెల్లడించిరి. సర్వు:—వీరు కొన్నాళ్లు పాయాలి కేటిమాట మరిచిపోతే బాగుంటుందేమో అను కుంటాను. కారకుడు:— వర్ణాతీతనిపించార - మిగత వారందరు అందరే. మొత్తంమీద రక్తి కట్టించిన కావలి నాటకము.

—ఒక ప్రేక్షకుడు

కలెక్టరు వద్దకు రైతుల రాయబారము

ఒంగోలి ... విశాఖ పట్నం జిల్లా కలెక్టరుగారి యొద్దకు శ్రీయుత పి. శ్యామసుందరరావు గారి నాయకత్వమున రైతులు రాయబారము వెళ్లి ... ఒంగోలి, తల్లా విజయ నగరం ఎస్టేటులనుండి షుమారు 500 మంది తమ కష్ట సుఖములను విన్నవిం చుకొనిరి. రైతుల కష్టముల దెల్పు నివే దిక నొకదానిని సమర్పించిరి.

కలెక్టరుగారి జవాబు

ఎక్కువ రోడ్డుపనులు చేయుటకు నిధులేదనియు ఇదివరకు జరుగుచున్నవి త్వరగ జరుపబడుననియు, తాత్కాలిక ములగు బావుల విషయమున తాను స్వయముగా తనిఖీచేసి అవసరమైనచో ఇంకను ఎక్కువలోతు త్రవ్వింతుమని యు, జలాధారమ్మతునుగూర్చి అగ త్యమగు మరమ్మతులు జమీందార్లు జరి గించనిచో ఎస్టేటు ల్యాండాక్టు 135 సె క్షను ననుసరించి అర్జీ దాఖలు చేసికొన వలెనని సెలవిచ్చిరి. శిస్తు ముజరా జమీందార్ల వివేచనపై నాధారపడి యున్నందున అట్టి ముజరాలిచ్చుటకు తమ కధికారము లేదనియు, నీటివసతు లచే మరమ్మతు కారణముగా పంట నష్టము సంభవించిన ప్రదేశములలో నగదు శిస్తులు మెట్టశిస్తులకు తగ్గింప బడవలెనని కోరుటకు రైతులకు స్వాతం త్ర్యము కలదనియు తెల్పిరి. మరియు వ్యవసాయమునకై స్వల్పవాయిదా రుణా ము లివ్వబడుననియు, తాను మకాము చేయునంతకాలము స్వయముగ తనిఖీ చేసి తనకు విన్నవింపబడిన విమ.తులు


వివిధరకముల స్వర్ణ, రజిత, ఆభరణములకు సుందరమైన, సామానులకు నమ్మకమైన వర్తకులు.


శేటు వర్ధాజి తారాచెందు కంపెని,

ది ఇండియన్ కెమికల్ డైమండువర్క్సు రంగూనువారి ప్రతినిధులు


నెం 421 చిన్నబజారు–నెల్లూరు.







(నవన బంగారుకు మెండికి గ్యారంటి.)

యీ స్టీమరు రిజిస్టరు ట్రేడు మార్కుగల అసలు



రంగూను కెమికల్ డైమండ్సునే ఉపయోగింపుడు.

మరి:—బంగారు వెండినగల తాకట్టుమీద సకీసైన వడ్డీలకు సైతం యివ్వబడును.

స్టౌ బీడి



ఒకసారి శిల్పి బాగాకుయందలిసువాసన గమనింపుడు

మదనామృతము.

సమస్త శుక్లధాతునష్టములు, బలహీనము, నిస్సత్తువల మాన్పి బలము, వీర్యము, ఉత్సాహము, సౌందర్యశక్తిని వృద్ధిచేయును. 2 దర్బీలు చాలును. దర్బీ రు. 1—4—0.

మకరధ్వజము.

అనుపాన భేదములచే సమస్తరోగముల నిర్మూలనము చేయును.

గులము 1-కి రు 8-8-0. కేటలాగు ఉచితము.

విశ్వామిత్ర ఆయుర్వేద ఫార్మసి, చందలూను.

దుద్దుకూరుపోస్టు, గుంటూరుజిల్లా.

వేచియుండుడు! గొప్పలాభము పొందుడు!

గాలి విమానముపై ప్రకటన చేయుదురు !!

లండను, అమెరికా, జర్మనీ, జపాన్, ఫ్రాన్సు, మొదలగు విదేశములలో ప్రదర్శించుటకు ఏర్పాట్లు అయినవి.

9.5.36 శనివారం మొదలు నెల్లూరు క్రొత్తహాలులో

శ్రీ లక్ష్మి ఫిలిమ్సువారి అద్భుత తెనుగు టాకీ.

ద్రౌపతి మానసంరక్షణము

మీ వూరిలో 9 వ తేది గాలివిమానముపై ప్రకటన చేయుదుము.

ఎరకాగితం తెచ్చినవారికి ప్రదర్శనం ఉచితంగా చూపింపబడును.



ఖండ ఖండాంతరముల విశేషముల చాటిన శ్రీయుత రాగిణీదేవి గోపినాథుల భారతీయ భరతనాట్యము గాంచి యానందింపుడు.

శ్రీ మైలవరం కంపెనీ పాటలతో చేర్చబడిన గొప్ప చలన చిత్రము.

పాటలు
- విదురు:— ఎవ్వరికి తెలుపుదును:— "మించిన పనికి పిదప యోచించిన గలుగును లాభము."
- భీముడు:— "కంచెలుడిన యాజానుబాహువు పదాహతులగ కేతురు"
- ద్రౌపది:— "సకల ధర్మవేదులారా సభాసీనులగు మహాత్ములారా యోచనచేయరా"

"దీన జనావన"

అద్భుతముగా యీఫిలిములందు పాడబడినవి.

For Booking Apply to:- **Lakshmi Films Ltd.,**
70 Godown Street,
G. T. MADRAS.

Chouty Nellore.